# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి/హైదరాబాద్ , సంపుటి : 01, సంచిక : 198, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శనివారం - 28 - సెప్టెంబర్ - 2024

## ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ అంశంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

వాయు నాణ్యతను పర్యవేక్షించడానికి, కాలుష్యాన్ని నియంత్రించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు

గాలిలోనే మొత్తం కలుషితం ఉన్నదని, ఎన్సీఆర్ రాష్ట్రాలకు చెప్పినట్లు ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ పనిచేయడం లేదు



## భారత్‌కు బిగ్ బూస్ట్.. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వంకై యూకే మద్దతు

యూఎన్ఎస్సీలో మరిన్ని దేశాలు ప్రాతినిధ్యం వహించాలి

భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాలుగా భారత్, బ్రెజిల్, జపాన్, జర్మనీ ఉండాలని కోరుకుంటున్నాం



## అయోధ్య రామ మందిరం కీలక నిర్ణయం

## తిరుమల లడ్డూ వివాదం..

బయటి సంస్థలు తయారుచేసిన ప్రసాదాలపై ఆలయంలో నిషేధం

దేవుళ్లకు ఆ ప్రసాదాలను నైవేద్యంగా పెట్టొద్దని ప్రధాన పూజారి నిర్ణయం



## ప్రతి ఒక్కరూ తిరుమల నిబంధనలను పాటించాల్సిందే



తిరుమల కోట్ల మంది హిందువుల పుణ్యక్షేత్రమన్న చంద్రబాబు

భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని వ్యాఖ్య

ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విన్నపం

అమరావతి: తిరుమల లడ్డూ ప్రసాదం వ్యవహారం పూర్తిగా రాజకీయరంగు పులుముకుంది. తిరుమల పర్యటనకు వెళుతున్నానని జగన్ ప్రకటించిన తర్వాత... ఈ వ్యవహారం మరింత ముదిరింది. క్రైస్తవుడైన జగన్ తిరుమల డిక్లరేషన్ పై సంతకం చేసిన తర్వాతే శ్రీవారిని దర్శించుకోవాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్ల మంది హిందువుల అతిపెద్ద పుణ్యక్షేత్రమని సీఎం చెప్పారు. మిగతా..2లో

# ఇది రాక్షస రాజ్యం...

# తిరుమల వెళ్లకుండా అడ్డుకుంటున్నారు

- నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతానన్న జగన్
- 15 సార్లకు పైగా తిరుమలకు వెళ్లానన్న మాజీ సీఎం
- తనను డిక్లరేషన్ అడుగుతున్నారని మండిపాటు
- చంద్రబాబును బీజేపీ పెద్దలు ఎందుకు వెనకేసుకొస్తున్నారు
- చంద్రబాబు పాపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి




అమరావతి : తిరుమల పర్యటనను మతం పేరుతో అడ్డుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. తన తండ్రి వైఎస్సార్ అనేక సార్లు తిరుమలను దర్శించుకున్నారు. నేను సీఎంగా 5సార్లు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించా. నా మతమేందో ప్రజలందరికీ తెలుసని అన్నారు. తిరుమల పర్యటన సందర్భంగా నెలకొన్న పరిస్థితులపై తాడేపల్లి నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతా తప్పేముంది. బయటకు పోతే హిందూత్వాన్ని, ముస్లిం, సిక్కు మతాలను గౌరవిస్తా.. అనుసరిస్తానని వెల్లడించారు. తిరుమలకు వస్తానంటే డిక్లరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేయడం శోచనీయమని ఆరోపించారు. ' నా మతం మానవత్వం. డిక్లరేషన్‌లో రాసుకుంటే రాసుకోండని' వెల్లడించారు. . దేవుడిని దర్శించుకోవడానికి ఐదేళ్లపాటు సీఎంగా పనిచేసినా వ్యక్తి పరిస్థితి ఇలా ఉంటే దళితుల పరిస్థితి ఏమిటని, వారిని రాబోయే రోజుల్లో గుడిలోకి రానిస్తారా. అంటూ అనుమానం వ్యక్తం చేశారు. తాను అధికారంలోకి రాకముందు చంద్రబాబు హయాంలోనే చేపట్టిన పాదయాత్ర తిరుమల నుంచే మొదలు పెట్టి, తిరుమలలోనే కాలినడకన స్వామివారిని దర్శించుకున్నానని వెల్లడించారు. అప్పుడు లేని మతం డిక్లరేషన్ ఇప్పుడే ఎందుకని ప్రశ్నించారు.

## అన్యమతస్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం... తిరుమలలో బోర్డులు ఏర్పాటు



- జగన్ తిరుమల పర్యటన ప్రకటనతో తెరపైకి డిక్లరేషన్ అంశం
- హిందూయేతరులు పాటించాల్సిన నిబంధనలతో బోర్డులు
- టీటీడీ నిబంధనలు తప్పక పాటించాల్సిందేనన్న సీఎం చంద్రబాబు

## పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతా!



- మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది
- గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయి
- హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణ కు ముందుకు రావాలి

# మంత్రివర్గ విస్తరణకు కసరత్తు

- దసరాకి మంత్రివర్గం విస్తరణ ఉండే ఛాన్స్..
- ఈసారి మైనారిటీ వర్గానికి కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్
- మైనార్టీ వర్గానికి మంత్రి పదవి కేటాయిస్తే ఎవరికి ఇవ్వాలనే దానిపై తర్జనభర్జన
- మైనార్టీ నేతల్లో ఎవరికి ఈసారి మంత్రివర్గంలో బెర్తు దక్కుతుందో అనేది దసరా వరకు వేసి చూడాల్సిందే..!




హైదరాబాద్: త్వరలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో తన మంత్రివర్గాన్ని విస్తరణ చేపట్టబోతున్నారు. మంత్రివర్గ విస్తరణ లో ఈసారి మైనార్టీ నేతకు మంత్రి పదవి దక్కుతుందా లేదా అనేది ప్రధానంగా చర్చ జరుగుతుంది. మరోవైపు ఇప్పటికే మంత్రివర్గ విస్తరణకు కసరత్తును కూడా పూర్తి చేసినట్లు తెలుస్తోంది. దసరాలోపు మంత్రి వర్గాన్ని చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారట. అయితే ఇప్పుడు మంత్రి పదవి దక్కనున్న మైనార్టీ నేత ఎవరు అనేది ప్రధానంగా చర్చ జరుగుతుంది పీసీసీ అధ్యక్షుడి నియామకం పూర్తి అయ్యాక పెండింగ్ లో ఉన్న మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇందుకు అధిష్టానం కూడా ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. దసరా లోపు పూర్తిస్థాయి విస్తరణ ఉండబోతుందన్నట్లు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు వస్తున్న నేపథ్యంలో ఆశావాహులు మరొకసారి తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ముఖ్యంగా ఈసారి మైనారిటీ వర్గానికి కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఎందుకంటే అసెంబ్లీ ఎన్నికల్లో మైనార్టీ ఓటు బ్యాంక్ బీఆర్ఎస్ కే ఎక్కువ పడింది. ఈ నేపథ్యంలో ఈసారి మంత్రివర్గంలో మైనార్టీకి చోటు కల్పించి జీహెచ్ఎంసీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థలలో పట్టు మిగతా..2లో

## తెలంగాణ వరద బాధితులకు రిలయన్స్ సాయం.. సీఎంకు రూ.20 కోట్ల చెక్కు అందజేత



హైదరాబాద్: తెలంగాణలో ఇటీవలి భారీ వర్షాలు, వరదలకు నిరాశ్రయులుగా మారిన ప్రజలను ఆదుకోవడానికి రిలయన్స్ కంపెనీ ముందుకొచ్చింది. కంపెనీ తరపున రూ.20 కోట్ల విరాళం ప్రకటించింది. ఈమేరకు శుక్రవారం రిలయన్స్ కంపెనీ యజమాని ముకేశ్ అంబానీ, ఆయన భార్య నీతా అంబానీ తరపున వచ్చిన ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. కంపెనీ తరపున రూ.20 కోట్ల విరాళానికి సంబంధించిన చెక్కును అందజేశారు. రిలయన్స్ కంపెనీ ప్రతినిధులతో పాటు ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. కాగా, వరద బాధితులకు సాయం చేయడానికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు సామాన్యులు కూడా తోచిన విరాళం పంపిస్తున్నారు.

## తిరుమలలో డిక్లరేషన్ ఫారం ఇలా ఉంటుంది!



- జగన్ తిరుమల పర్యటన నేపథ్యంలో ఎక్కువగా వినిపిస్తున్న మాట... డిక్లరేషన్
- జగన్ తిరుమల వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సిందనంటూ ప్రభుత్వం స్పష్టీకరణ
- తిరుమల పర్యటన రద్దు చేసుకున్న జగన్

# నేడు హైదరాబాద్ రానున్న రాష్ట్రపతి ముర్ము

నల్సార్ స్నాతకోత్సవానికి హాజరు సిటీలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్

ట్రాఫిక్ డైవర్షన్ వివరాలు వెల్లడించిన అడిషనల్ సీపీ



హైదరాబాద్: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం హైదరాబాద్ రానున్నారు. ఈ నేపథ్యంలో బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, మిగతా..2లో

# అనుమతులు ఉన్న భవనాలను కూల్చడం ఏంటీ..?

సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు లేఖ



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే కట్టడాలు నిర్మించాల్సిందిపోయి.. ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న నిర్మాణాలను తొలగించేందుకు.. సరైన ప్రణాళిక లేకుండా ఏకపక్షంగా ముందుకెళ్తున్నారు. దీనిపై పేద ప్రజలు చేస్తున్న ఆందోళనలను, వారి మనోవేదనను పరిగణనలోకి తీసుకోకుండా.. కేబినెట్ సమావేశంలో హైడ్రాకు అధికారాలు కట్టబెట్టడం అన్యాయమన్నారు. హైదరాబాద్ పరిసరాల్లో హైడ్రా ఆధ్వర్యంలో జరుపుతున్న కూల్చివేతలపై పునరాలోచన మిగతా..2లో

# అయోధ్య రామ మందిరం కీలక నిర్ణయం

# తిరుమల లడ్డూ వివాదం..

ఢిల్లీ: తిరుమల శ్రీవారి లడ్డూ వివాదం నేపథ్యంలో అయోధ్య రామ మందిరం నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. బాల రాముడికి బయటి సంస్థలు తయారుచేసిన ప్రసాదాలను నైవేద్యం పెట్టడంపై నిషేధం విధించారు. ఆలయ పూజారుల సమక్షంలో తయారుచేసిన ప్రసాదాలనే స్వామికి నైవేద్యం పెట్టాలని, భక్తులకు ప్రసాదంగా అందించాలని నిర్ణయించినట్లు ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాలలో బయటి వ్యక్తులు తయారు చేసిన ప్రసాదాలను నిషేధించాలని, తిరుమలలో లడ్డూ ప్రసాదాల తయారీ మొత్తం ఆలయ పూజారుల పర్యవేక్షణలోనే జరిపించాలని కోరారు. అలా తయారుచేసిన ప్రసాదాలను మాత్రమే దేవుళ్లకు సమర్పించాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందన్న ఆరోపణలపై దేశవ్యాప్తంగా భక్తులు, సాధుసన్యాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అదేవిధంగా మార్కెట్లో అమ్ముతున్న నూనె, నెయ్యిల నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ అంశంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: ఢిల్లీలో వాయు నాణ్యత సరిగా లేని అంశంపై శుక్రవారం సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. వాయు నాణ్యతను పర్యవేక్షించడానికి, కాలుష్యాన్ని నియంత్రించడానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాయు నాణ్యత నిర్వహణ కమీషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, ఏజీ మాసిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. గాలిలోనే మొత్తం కలుషితం ఉన్నదని, ఎన్సీఆర్ రాష్ట్రాలకు చెప్పినట్లు ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ పనిచేయడం లేదని జస్టిస్ ఓకా తెలిపారు. కమిటీలు ఏర్పాటు చేసి ఒక్క చర్య కూడా తీసుకోవడం లేదన్నారు. సీఏక్యూఎం పూర్తిగా పనిచేయలేదని చెప్పడం లేదని, కానీ అనుకున్న రీతిలో ఆ ప్యానెల్ పర్ఫార్మ్ చేయలేదని జస్టిస్ ఓకా వెల్లడించారు. శీతాకాల సమయంలో ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో తీవ్ర వాయు కాలుష్యం నమోదు అయ్యే విషయం తెలిసిందే. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల హర్యానా, పంజాబ్ రాష్ట్రాల నుంచి భారీ స్థాయిలో వాయు కాలుష్యం జరుగుతున్నది. మీరు తీసుకున్న చర్యల వల్ల కాలుష్యం తగ్గిందా అని సీఏక్యూఎం చైర్మెన్ రాజేశ్ వర్మను సుప్రీంకోర్టు అడిగింది.

## భారత్‌కు బిగ్ బూస్ట్.. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వంకై యూకే మద్దతు

ఢిల్లీ: ప్రపంచ శాంతి స్థాపనే లక్ష్యంగా ఏర్పాటైన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ దిశగా ప్రధాని మోదీ ప్రపంచ దేశాల మద్దతు కూడగడుతున్నారు. భారత్ ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మద్దతు లభిస్తోంది. ఇప్పటికే పలు దేశాలు భారత్ కు భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం మద్దతు ప్రకటించాయి. తాజాగా ఈ జాబితాలోకి యూకే కూడా వచ్చి చేరింది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 79వ సెషన్‌లో బ్రిటన్ ప్రధాని కైర్ స్టార్మర్ మాట్లాడుతూ.. యూఎన్ఎస్‌సీలో మరిన్ని దేశాలు ప్రాతినిధ్యం వహించాలని పేర్కొన్నారు. 'భద్రతా మండలిలో తగినన్ని సభ్యదేశాలు లేనంతవరకూ ప్రతిపక్ష ప్రయోజనాలకు అనుగుణంగా ముందుకు సాగడం కష్టం. కాబట్టి భద్రతామండలిని మరింత పటిష్టం చేయాలి. ఇందులో భాగంగానే శాశ్వత సభ్యత్వ దేశాల సంఖ్యను పెంచాలి. భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాలుగా భారత్, బ్రెజిల్, జపాన్, జర్మనీ ఉండాలని కోరుకుంటున్నాం. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలి' అని అన్నారు. అంతకుముందు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడంపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రన్ స్పందించిన విషయం తెలిసిందే. జనరల్ అసెంబ్లీలో మెక్రాన్ ప్రసంగిస్తూ.. యూఎన్ఎస్‌సీ విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందని మెక్రాన్ అభిప్రాయపడ్డారు. భద్రతా మండలిలో భారత్‌కు మద్దతు ప్రకటించారు. యూఎన్ఎస్‌సీ సమర్థతను పునరుద్ధరించడానికి ఈ మార్పులు తగినవి అని పేర్కొన్నారు. ఇక గత వారం ఐరాస భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి అమెరికా కూడా మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక అమెరికన్ టైకూన్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సైతం గతంలోనే భారత్‌కు మద్దతు ప్రకటించారు. కాగా, భద్రతా మండలిలో భారత్‌కు సాధారణ సభ్యత్వం మాత్రమే ఉంది. భద్రతా మండలిలో ప్రస్తుతం చైనా, అమెరికా, యూకే, ఫ్రాన్స్, రష్యా దేశాలు శాశ్వత సభ్య దేశాలుగా కొనసాగుతున్నాయి. ఈ ఐదు దేశాలకు ప్రత్యేకంగా వీటో పవర్ ఉంటుంది. మండలి సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలను ఈ ఐదు దేశాల్లో ఏ ఒక్క దేశం అభ్యంతరం వ్యక్తం చేసినా సరే ఆ నిర్ణయం వీగిపోతుంది. శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు ఈ ఐదింటిలో నాలుగు మద్దతు ఇస్తున్నా.. చైనా మాత్రం భారత్ ప్రయత్నాలకు అడ్డుపడుతోంది.

## అన్యమతస్తుల కోసం టీటీడీ కీలక నిర్ణయం... తిరుమలలో బోర్డులు ఏర్పాటు

తిరుపతి: వైసీపీ అధినేత జగన్ తిరుమల పర్యటనకు వెళతానని ప్రకటన వెలువడగానే, అన్యమతస్తులు-డిక్లరేషన్ అంశం తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే ఇతర మతాల వారి కోసం బోర్డులు ఏర్పాటు చేయనుంది. అన్యమతస్తులు తిరుమల వచ్చినప్పుడు పాటించాల్సిన నియమ నిబంధనలను ఆ బోర్డుల్లో పొందుపరచనున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ఏటీసీ సర్కిల్, గోకులం గెస్ట్ హౌస్ వద్ద ఈ బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ టీటీడీ నిబంధనలు పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు ఇప్పటికే ట్వీట్ చేసిన నేపథ్యంలో... టీటీడీ బోర్డుల ఏర్పాటు నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ప్రతి ఒక్కరూ తిరుమల నిబంధనలను పాటించాల్సిందే

మొదటి పేజి తరువాయి

ఈ దివ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండడం మన అందరి అదృష్టమని అన్నారు. ఏడుకొండలవాడి పవిత్రతను కాపాడేందుకు, భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమనిష్ఠలతో, శ్రద్ధాసక్తులతో స్వామివారిని కొలుస్తారని అన్నారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలను, ఆగమశాస్త్ర ఆచారాలను, టీటీడీ నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నానని అన్నారు. భక్తుల మనోభావాలకు, ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. 'ఓం నమో! శ్రీ వెంకటేశాయ నమః' అని ట్వీట్ చేశారు. మరోవైపు, జగన్ తన తిరుమల పర్యటనను రద్దు చేసుకున్నారు. కాసేపట్లో ఆయన మీడియా ముందుకు రానున్నారు.

## పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతా!

హైదరాబాద్: మూసీపై సీఎం రేవంత్ మరో ప్రకటన చేశారు. మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణ కు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐతో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు. ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీ హాల్ కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్తులో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. జూబ్లీహాల్ ను దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐకి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సీఎం వివరించారు. హైకోర్టు భవనాన్ని కూడా రక్షించాల్సిన అవసరముందని సీఎం అన్నారు.

## నేడు హైదరాబాద్ రానున్న రాష్ట్రపతి ముర్ము

మొదటి పేజి తరువాయి



బందోబస్తును పర్యవేక్షించాలని పోలీసులకు సూచించారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, నాలుగు ఫుడ్ కోర్టులు, మీడియా సెంటర్, ఇతర స్టాళ్లను పరిశీలించారు.

పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా శనివారం హైదరాబాద్ నగరంలోని పలుప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి బేగంపేట , హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీఓ, ప్లాజా, తివోలి, కారా?నా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులుంటాయని స్పష్టం చేశారు.

నల్సార్ స్నాతకోత్సవం లో ప్రెసిడెంట్ ..

శామీర్‌పేట లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయలో శనివారం జరిగే 21వ స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా ద్రౌపది ముర్ము హాజరవుతున్నారు. గౌరవ అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, నల్సార్ చాన్స్‌లర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింహులు విచ్చేస్తున్నట్లు విశ్వవిద్యాలయ వీసీ క్రిష్ణదేవరావ్ మీడియాకు వెల్లడించారు.

# ఇది రాక్షస రాజ్యం... తిరుమల వెళ్లకుండా అడ్డుకుంటున్నారు

రాజకీయ లబ్ది కోసం హిందూ ధర్మాన్ని వాడుకోవడం ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబుకు సబబేనా అంటూ నిలదీశారు. మతాలను రాజకీయం కోసం వాడుకోవడం దౌర్భాగ్యమని అన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసిన చంద్రబాబును ఎందుకు మందలించడం లేదని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన పాపాన్ని రాష్ట్ర ప్రజల మీద పడకుండా ఉండేందుకు నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో గుడిల్లో పూజలు చేయాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఇది రాక్షస రాజ్యం... తిరుమల వెళ్లకుండా అడ్డుకుంటున్నారు: జగన్ ప్రెస్ మీట్

తన రాజకీయ జీవితంలో ఇంత దుర్మార్గమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి అయిన తాను తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వెళుతుంటే అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. ఇవాళ తిరుమల పర్యటన రద్దు చేసుకున్న అనంతరం జగన్ మీడియా సమావేశం నిర్వహించారు. ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ... దేవుడి దగ్గరకు వెళుతుంటే అడ్డుకునే కార్యక్రమాన్ని ఎప్పుడూ చూడలేదని చెప్పారు. జగన్ తో పాటు వెళ్లేందుకు అనుమతి లేదంటూ వైసీపీ నేతలకు నోటీసులు ఇచ్చారని దుయ్యబట్టారు. ఇది రాక్షస రాజ్యం కాదా? అని ప్రశ్నించారు. లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేసేందుకే ఇలా చేస్తున్నారని అన్నారు. వంద రోజుల ప్రభుత్వ పాలన వైఫల్యాల నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా బీజేపీ శ్రేణులను పిలిపించారని... ఇది బీజేపీ పెద్దలకు తెలుసో? తెలియదో? అని జగన్ చెప్పారు. తిరుమలకు అనుమతి లేదంటున్నారని... మాజీ సీఎంకు స్వామిని దర్శించుకునే హక్కు కూడా లేదా? అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేసి దేవుడి పవిత్రతను దెబ్బతీశారని దుయ్యబట్టారు. రాజకీయ దురుద్దేశంతోనే జంతు కొవ్వు కలిసిందని ప్రచారం చేశారని అన్నారు. తిరుమల లడ్డూ విశిష్టతను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అబద్ధాలను ఆధారాలతో సహా నిరూపిస్తామని చెప్పారు. తప్పులు చేయలేని విధంగా టీటీడీ వ్యవస్థ ఉంటుందని జగన్ చెప్పారు. ప్రసిద్ధిగాంచిన వ్యక్తులే టీటీడీ బోర్డులో ఉంటారని... వారే నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. టీటీడీ టెండర్ల ప్రక్రియలో ప్రభుత్వానికి ప్రమేయం ఉండదని చెప్పారు. టెండర్లలో తక్కువ కోట్ చేసిన వారికే ఆర్డర్లు ఇస్తారని తెలిపారు. టీటీడీ చరిత్రలో తొలిసారి లడ్డూ శాంపిల్ ను గుజరాత్ లోని ల్యాబ్ కు పంపించారని అన్నారు.




## మంత్రివర్గ విస్తరణకు కసరత్తు

మొదటి పేజి తరువాయి

స్థానిక సంస్థలలో పట్టు సాధించాలని కాంగ్రెస్ భావిస్తుంది. అయితే మైనార్టీ వర్గానికి మంత్రి పదవి కేటాయిస్తే ఎవరికి ఇవ్వాలనే దానిపై సీఎం రేవంత్ రెడ్డి తోపాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తర్జనభర్జన పడుతున్నారట. ఇప్పటికే సీనియర్ నేత షబ్బీర్ అలి అదేవిధంగా ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన అమీర్ అలీ ఖాన్, వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మాతుల్లా హుస్సేన్, ఫిరోజ్ ఖాన్, అజారుద్దీన్ ల పేర్లు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అడ్వైజర్ గా ఉన్న షబ్బీర్ అలీకి మంత్రి పదవి ఇస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనార్టీ ఓట్ బ్యాంక్ పెంచుకోవచ్చని హైకమాండ్ ఆలోచిస్తుందట. మరోవైపు ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన అమీర్ ఖాన్ పేరు కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆయనకు ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టారని కూడా గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఇక ఫిరోజ్ ఖాన్ విషయానికొస్తే హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో దమ్మున్న మైనార్టీ నేతగా పేరు ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, పార్లమెంటు ఎన్నికల్లో టికెట్ కోసం ఆశించి భంగపడ్డారు. ఇదే హైకమాండ్ నేతల దృష్టిలో పడేలా చేసింది. అయన పేరు కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మాతుల్లా హుస్సేన్ ను మంత్రివర్గంలోకి తీసుకుంటే, ఏ విధంగా ఉంటుందని ఆలోచనలో కాంగ్రెస్ తోపాటు సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. మొత్తానికి మరి మైనార్టీ నేతల్లో ఎవరికి ఈసారి మంత్రివర్గంలో బెర్తు దక్కుతుందో అనేది దసరా వరకు వేసి చూడాల్సిందే..!

## జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ... సీజేఐకి లేఖ రాశాను: వైఎస్ షర్మిల



అమరావతి: తిరుమల లడ్డూ కల్తీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ఆమె అన్నారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు ఉన్నట్టు ల్యాబ్ పరీక్షల్లో నిర్ధారణ అయిందని చెప్పారు. ఈ దారుణ ఘటనపై ప్రజలకు నిజానిజాలు తెలియాల్సి ఉందని అన్నారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తాను లేఖ రాశానని షర్మిల తెలిపారు. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకుని విచారణ జరపాలని సీజేఐని కోరామని చెప్పారు. తిరుమల డిక్లరేషన్ రూల్ అందరికీ వర్తిస్తుందని... ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించాల్సిందేనని అన్నారు.


# అనుమతులు ఉన్న భవనాలను కూల్చడం ఏంటీ..?

మొదటి పేజి తరువాయి



పునరాలోచన చేయాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) పేరుతో ఓ విభాగాన్ని ఏర్పాటుచేసి, పేదలను రోడ్డుపాలు చేస్తున్నారన్నారు. సాధారణంగా.. ప్రభుత్వాలేవైనా నిర్మాణాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలనుకుంటాయి. చరిత్రలో నిలిచిపోయేలా పేదలకు నిలువ నీడ నిచ్చే ఇండ్లు, రోడ్లు, భవనాలు, బ్యారేజీలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు కట్టడం, ప్రజలకు ఉపయోగపడే ఇతర నిర్మాణాలపై దృష్టి సారించి ప్రజలకు మేలుచేసేందుకు ప్రయత్నిస్తాయి. కానీ, రేవంత్ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా.. కూల్చివేతల ద్వారా పేరు తెచ్చుకోవాలని భావిస్తున్నట్లు అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. కనీస ప్లానింగ్ లేకుండా విచ్చలవిడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. దీన్ని సాకుగా తీసుకుని కాంగ్రెస్ సర్కార్.. నిర్మాణాత్మక ఆలోచనలకు, ప్రజోపయోగ మౌలికవసతుల నిర్మాణానికి డబ్బుల్లేవన్న కారణాలు చూపుతోందన్నారు. ఎలాంటి ప్రణాళిక లేకుండానే, హడావుడి చేసి నిత్యం వార్తల్లో ఉండే లక్ష్యంతో.. అక్రమ కట్టడాల పేరిట ఇండ్లను కూల్చివేసే మార్గాన్ని ఎంచుకుందని దుయ్యబట్టారు. ఈ ప్రక్రియను.. న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా చేపట్టి ఉంటే బాగుండేదని తెలంగాణ ప్రజల అభిప్రాయపడుతున్నారని గుర్తు చేశారు. బాధితుల ఆందోళనలు, మేధావుల ఆలోచనలను పరిగణనలోనికి తీసుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు. దీనికి ఓ స్పష్టమైన విధానం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను మేం సమర్థించం కాకపోతే.. వీటిపై చర్యలు తీసుకునే సమయంలో చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా ఉండాలన్నారు. ముఖ్యంగా.. పేద, మధ్యతరగతి విషయంలో వీటి ఆధారంగానే పనిచేయాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం అక్రమ కట్టడాలు అంటున్న ప్రాంతాల్లో వెలసిన ఇండ్లకు ప్రభుత్వం తరపున కోట్ల రూపాయలు ఖర్చుచేసి వేసిన రోడ్లు, వెలిగించిన వీధి లైట్లు, కల్పించిన తాగునీటి వసతులు, డ్రైనేజీ సౌకర్యం, కరెంటు కనెక్షన్లు, కమ్యూనిటీ హాళ్లు, చివరకు జీహెచ్ఎంసీ తరపున ఇంటి నెంబరును కేటాయించిన విషయం వాస్తవం కాదా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. దశాబ్దాలుగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏల ద్వారా సేవలు అందిస్తూ పన్నులు తీసుకుంటున్నప్పుడు అక్రమం అనిపించిందని నిలదీశారు. హఠాత్తుగా అక్రమం అంటే వాళ్లు ఎక్కడకు వెళ్లాలి? పేద, మధ్యతరగతి ప్రజలు ఏమైపోవాలి? పేద, మధ్యతరగతి ప్రజలు అప్పులు చేసి, బ్యాంకు రుణాలు తీసుకుని.. ప్లాట్లు, అపార్టుమెంట్లు కొనుక్కున్నారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. అధికారిక అనుమతులు ఉన్న భవనాల్ని కూడా నేలమట్టం చేయటం బాధాకరమన్నారు. ప్రభుత్వానికి సమగ్ర ప్రణాళిక ఉండాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిజాయితి, పారదర్శకత, మానవత్వం, సామాజిక బాధ్యత, నిర్మాణాత్మక నియమ నిబంధనలు ఉండాలి. మూసీ పరివాహక ప్రాంతంలో 15 వేలకు పైగా పేద, మధ్య తరగతి కుటుంబాలున్నాయి. వారి నివాసాలను హైడ్రా ద్వారా కూల్చేముందు.. వారితో చర్చించాలని కేంద్ర మంత్రి సూచించారు. పాలకులు, అధికారుల అవినీతి, ఓటుబ్యాంకు రాజకీయాల కారణంగా ప్లాట్లుగా చేసి మధ్య దళారీల ద్వారా అమ్మారన్నారు. పేదలు జీవితమంతా సంపాదించిన సొమ్ముతో నిర్మించుకున్న ఇండ్లను కూల్చే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ముఖ్యమంత్రిగా తీసుకునే నిర్ణయం.. అందరికీ న్యాయం జరిగేలా ఉండాలని కేంద్ర కిషన్ రెడ్డి ఆకాంక్షించారు..

## తిరుమలలో డిక్లరేషన్ ఫారం ఇలా ఉంటుంది!



Declaration Form
TIRUMALA TIRUPATI DEVASTHANAMS
Form of Declaration to be furnished by a Non-Hindu Pilgrim for Admission into Sri Tirumala Temple
Surname
First Name
Middle Name
Address
Mobile No
ID Proof Produced (Tick ✓) : Ration Card / Driving Licence / Aadhar Card / Passport / Voter ID
Witness:
Full Name
Mobile No
Signature



తిరుపతి: సుప్రసిద్ధ హైందవ పుణ్యక్షేత్రం తిరుమల విశిష్టత గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల కొండ హిందువులకు పరమపవిత్రమైన సన్నిధి. ఇప్పుడు లడ్డూ కల్తీ వ్యవహారం కారణంగా ఏడుకొండలవాడి పేరు నిత్యం మీడియాలో మార్మోగుతోంది. ఈ నేపథ్యంలో, మాజీ ముఖ్యమంత్రి జగన్ తిరుమల పర్యటన వివాదాస్పదం కావడం తెలిసిందే. ఆయన తిరుమల పర్యటనకు వెళతాననగానే, డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని కూటమి ప్రభుత్వ పెద్దలు స్పష్టమైన ప్రకటనలు చేశారు. అంతేకాదు, డిక్లరేషన్ ఇవ్వాలంటూ... ఒక్క వైసీపీ తప్ప అన్ని వర్గాల నుంచి జగన్ పై ఒత్తిడి అధికమైంది. ఈ పరిస్థితుల్లో జగన్ తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారు. జగన్ కారణంగా ఇప్పుడందరి దృష్టి తిరుమల డిక్లరేషన్ పై పడింది. హిందువులే కాదు... ఏ మతస్తులైనా తిరుమల రావొచ్చు, శ్రీవారిని దర్శనం చేసుకోవచ్చు. అయితే, హిందూయేతరులు తిరుమల ఆలయంలో ప్రవేశించేముందు తప్పనిసరిగా డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. తమకు వెంకటేశ్వరస్వామిపై నమ్మకం ఉందంటూ సంతకం చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి టీటీడీ నియమావళి పుస్తకంలో ఓ ప్రత్యేకమైన అధ్యాయమే ఉంది. 18వ అధ్యాయం పూర్తిగా డిక్లరేషన్ అంశాల కోసం కేటాయించారు.

డిక్లరేషన్ ఫారం ఎలా ఉంటుందంటే...

"తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయాలు ప్రజా దేవాలయాలు. హిందువులు తమ హక్కు కొద్దీ ఈ ఆలయాలను సందర్శించవచ్చు. అదే సమయంలో ఇతర మతస్తులు కూడా ఈ ఆలయాల్లోకి రావొచ్చు... దానిపై ఎలాంటి అభ్యంతరం లేదు. అయితే, టీటీడీ ఆలయాల్లోకి ప్రవేశించే ముందు అన్యమతస్తులు తప్పనిసరిగా డిక్లరేషన్ ఇవ్వాలి" అని ఆ ఫారం మొదట్లోనే పేర్కొన్నారు. ఆ తర్వాత... అన్యమతస్తులు డిక్లరేషన్ ఫారంలో తమ పేరు, చిరునామా రాయాలి. ఏ ఆలయం అయితే ఆ ఆలయంలోని దేవుడి పేరు రాసి, ఆ దేవుడిపై తమకు నమ్మకం ఉందని, ఆ భగవంతుడి ఆరాధనను గౌరవిస్తామని అంగీకరిస్తూ సంతకం చేయాలి. ఈ ఫారంపై సాక్షులు కూడా సంతకం చేయాల్సి ఉంటుంది. ఇక ఈ డిక్లరేషన్ ఫారంను ఆలయ పేష్కార్ (ప్రత్యేక అధికారి)కి, లేక ఆలయంలో విధుల్లో ఉన్న ఇన్చార్జి అధికారికి అందజేయాలి. ఆ అధికారి ఆమోద ముద్ర వేసిన అనంతరం.... అందరు భక్తుల్లాగానే, అన్యమతస్తులు కూడా ఆలయంలోకి ప్రవేశించవచ్చు.

## చిట్టీ... అవి రాత్రికి రాత్రే పుట్టుకు వచ్చాయా?: కేటీఆర్

### మూసీ నది సాక్షిగా లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామన్న కేటీఆర్

### తాము నిర్మిస్తే... మీరు కూల్చివేస్తున్నారని విమర్శ

### అధికారులు మీ టేబుల్ ముందు పెట్టిన డబుల్ లెక్కలు చూసి మతిపోతుందా? అన్న కేటీఆర్



హైదరాబాద్: బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించలేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని, మరి మూసీ నది సాక్షిగా హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు రాత్రికి రాత్రే పుట్టుకు వచ్చాయా చిట్టీ...! అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించామన్నారు. తాము నిర్మిస్తే మీరు కూల్చేస్తున్నారని విమర్శించారు. తమది నిర్మాణమైతే... మీది విధ్వంసమని మండిపడ్డారు. లక్షల నిర్మాణాలు మావి అయితే... లక్షల కూల్చివేతలు మీవని ధ్వజమెత్తారు. మూసీ నది సాక్షిగా మహానగరంలో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇవేనని ఫోటోలను పోస్ట్ చేశారు. కాంగ్రెస్ విష ప్రచారాలు, అబద్ధాలు చెబుతున్నారనడానికి ఇది మరో సాక్ష్యమన్నారు. తాము డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టలేదని మభ్యపెట్టారని, మరి లక్ష ఇళ్లు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలనలో మీ అధికారులే మీ టేబుల్ ముందు పెట్టిన ఇళ్ల లెక్కలు చూసి మతిపోతోందా? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిజం... ఆయన హామీలు నిజం... ఆయన మాట నిజమని తెలిసి మింగుడు పడటం లేదా? అన్నారు. మీ జూటా మాటలు, కుట్రలకు... మీ దిమాక్ తక్కువ పనుల డ్యామేజ్ కంట్రోల్‌కు ఈరోజు కేసీఆర్ గారి నిర్మాణాలే దిక్కయ్యాయన్నారు. కేసీఆర్ లక్ష డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు నిజం... కేటాయింపులు నిజమే అన్నారు. మీ నాలుకలు తాటి మట్టలు కాకుంటే మరోసారి అబద్ధాలు మాట్లాడవద్దని హితవు పలికారు.

# అధికారంలో ఉండగా భార్యతో కలిసి శ్రీవారికి ఎందుకు పట్టు వస్త్రాలు ఇవ్వలేదు

ఇప్పుడు ఏం రుజువు చేసుకోవడానికి తిరుమలకు వస్తున్నారు

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించడమే జగన్ అజెండా..!

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్ ): ఏ పని పాట లేకుండా ఖాళీగా ఉన్న పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి బెంగుళూరు నుంచి తాడేపల్లి చేరుకుని అక్కడ కొంతమంది ఇచ్చే పనికిమాలిన సహాలు సూచనలు తీసుకుని రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆరోపించారు. మెయిన్ రోడ్డులోని హోటల్ జగదీశ్వరిలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. శ్రీవారికి పట్టువస్త్రాలు గత అయిదేళ్లలో జగన్ దంపతులు ఇరువురు ఎందుకు సమర్పించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించి మత విద్వేషాలు రెచ్చగొట్టాలని జగన్ చూస్తున్నారని ఆరోపించారు. పరామర్శలంటే ఇష్టం ఉన్న జగన్ వాటి కోసమే ఎదురుచూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవల తమ ప్రభుత్వం నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం బహిరంగ సభలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ఇది మంచి ప్రభుత్వం... ప్రజల ప్రభుత్వం అని అన్నారు. రాజమండ్రిలో ఈ నెల 21 నుండి 26వ తేది వరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం రాజమండ్రి సిటీలో 8 బహిరంగ సభలు నిర్వహించామని సుమారు 25 వేల మంది హాజరైనట్టు తెలిపారు. 100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ, సంక్షేమానికి తూట్లు పొడిచిన వైయస్ఆర్ సీపీ పాలన పై ప్రజల్లో అవగాహన కల్పించామన్నారు. 100 రోజుల్లో పెన్షన్లు పెంచామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, చెత్తపై పన్ను రద్దు చేశామన్నారు. ప్రజల సమస్యలు విని అవగాహన చేసుకున్నాని వాటిని ముఖ్యమంత్రి దృష్టికి వెళుతున్నామన్నారు. వైయస్ఆర్ సీపీ పాలనలో ఒక్క రేషన్ కార్డులు ఇవ్వకపోగా ఉన్నవి తొలగించారన్నారు. ప్రజలంతా కూటమి ప్రభుత్వంలో ఆనందంగా ఉన్నారన్నారు. విజయవాడ వరద సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించిన తీరుకి ప్రజలు హర్షిస్తున్నారన్నారు. అభద్రతా భావంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు ఉన్నారన్నారు. ప్రధానంగా ఇళ్ల పట్టాల సమస్య ఉందని, గత ప్రభుత్వంలో స్థానిక నాయకులు స్థలాలు కొనుగోలు, ఇళ్ల పట్టాల విషయం, ఆవ భూములు కొనుగోలు చేసిన అవినీతి అక్రమాలు వెలికి తీస్తున్నామని, 4 లేదా 5 నెలల్లో వాటిని బయటపెడతామన్నారు. మీ భద్రత మా బాధ్యత పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. మహిళల రక్షణ కోసం షి టీమ్స్ రాజమండ్రి పరిదిలో ప్రారంభించాలని ఎస్పీకి విన్నవించినట్టు తెలిపారు. వైయస్ఆర్ సీపీ హయంలో ఒక్క సీఎంఆర్ఆర్ చెక్కు ఇవ్వలేదని, తాము తన నియోజకవర్గ పరిధిలో 100 రోజుల్లో 16 లక్షల రూపాయిలు సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా చెక్కులు ప్రజలకు ఆందించామన్నారు. మరి కొన్ని ఆమోదం కోసం సెక్రటేరియట్‌లో ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే నగరంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, దగ్గరుండి డ్రైనేజీల్లో సిల్టును తీయించడం జరిగిందన్నారు. అంటే ఎంతటి భారీ వర్షం వచ్చినప్పటికీ కొద్ది సేపటికే వర్షపు నీరు రోడ్లపై లేకుండా ఉంటోందన్నారు. నగరంలో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడ వరద బాధితుల కోసం దాతలు తమకు అందచేసిన రూ. 25 లక్షలను ముఖ్యమంత్రికి అందచేసినట్టు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచనలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. అనంతరం పది మందికి సుమారు 16 లక్షల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అర్హులకు అందచేశారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు అత్తి సత్యనారాయణ, చల్లా శంకరరావు, బొమ్మన జయకుమార్, యెనుముల రంగబాబు, బూరా రామచంద్రరావు, తవ్వా రాజా, రొబ్బి శేఖర్, మండవిల్లి శివ, యిన్నమూరి దీపు, పోలాకి పరమేష్, పిల్లి శ్యామ్, బుడ్డిగ రవి, సతీష్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, మన్నే కిషోర్ పాల్గొన్నారు.

## వై.పాలెంలో ఏరులై పారుతున్న మద్యం

దాబాల్లో కస్టమర్లకు గోప్యంగా విక్రయం

ధర, సీసా పరిమణాన్నిబట్టి రూ.50-100 వరకు అదనంగా వసూలు

పట్టించుకోని పోలీసు, ఎక్సైజ్ అధికారులు



ఎర్రగొండపాలెం, (శుభోదయం న్యూస్ ): మండలంలోని దాబాలు,రెస్టారెంట్లు మినీ బార్లను తలపిస్తున్నాయి. ఇది రెస్టారెంట్ నిర్వాహకులకు, చిల్లర దుకాణ దారులకు వరంలా మారింది. పుల్లలచెరువు,మండల కేంద్రంలో అయితే దాదాపు అన్ని హోటళ్ళలో మద్యం ప్రియులు కనిపిస్తున్నారు.వ్యాపారం జరుగుతుందనే అత్యాశతో నిర్వాహకులు అనుమతిస్తూ కాష్ చేసుకుంటున్నారు.పోలీసులు కూడా చూసిచూడనట్లు ఉంటున్నారు. మండలంలోని పలుప్రధాన గ్రామాల్లో రోడ్లు పక్కన ఏర్పాటు చేసిన దాబాలు, రెస్టారెంట్లలో మద్యం అమ్మకాలు, మద్యపానం యథేచ్ఛగా సాగుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ల పక్కనున్న దాబాలు 12 గంటలూ తెరిచే వుండడంతో గ్రామాలలో ఉన్న దాబాలు, రెస్టారెంట్లు, చిన్న హోటళ్లలో మద్యం సేవించడానికి నిర్వాహకులు అనుమతిస్తున్నారు. అంతేకాక మద్యం విక్రయాలు కూడా జరుపుతున్నారు. ఇందుకోసం సమీపంలోని ప్రభుత్వ వైన్ షాపుల్లో పెద్ద మొత్తంలో మద్యం కొనుగోలు చేసి దాబాల్లో నిల్వ చేస్తున్నారు. క్వార్టర్ అయితే రూ.50-100, వసూలు చేస్తున్నారు. డాబాల్లో మద్యం సేవించడానికి అనుమతిస్తుండడంతో పలువురు మందుబాబులు ప్రభుత్వ వైన్ షాపులో మద్యం కొనుక్కొని, డాబాల్లోకి వచ్చి తాగుతున్నారు. దీనికి కూడా డాబాల నిర్వాహకులు అభ్యంతరం చెప్పడంలేదు. ఎందుకంటే ఆహార పదార్థాల అమ్మకం ద్వారా ఆదాయం వస్తుందన్నది వారి భావం. దాబాల్లో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం మూడు గంటల వరకు, తిరిగి రాత్రి ఏడు గంటల నుంచి లేట్ నైట్ వరకు మద్యం సరఫరా చేస్తున్నట్టు తెలిసింది. రహదారి పక్కనున్న డాబాలు రాత్రి 11 వరకూ తెరిచేవుండడంతో వీటిల్లో మద్యం అందుబాటులో వుంటున్నది. రహదారుల పక్కనున్న హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాల్లో మద్యం అమ్మకాలు, వినియోగం జరుగుతున్నా... పోలీసులు, ఎక్సైజ్ శాఖ పట్టించుకునే దాఖలాలు లేవు. మామూళ్ళ మత్తులో జోగుతున్నారనే విమర్శలుఉన్నాయి.మొక్కుబడిగా దాడులు చేయడం,వదిలేయడం వెనుక అమ్యామ్యాలు ఉన్నట్లు ఆరోపణలు ఎప్పటినుండో ఉన్నాయి.జిల్లా ఎస్పీ ఈ విషయాలపై సీరియస్ గా ఉన్నా క్షేత్ర స్థాయిలో పోలీసులు నిర్లక్ష్యం వెనుక ఆంతర్యం ఏమిటనేది చెప్పక్కర్లేదు. పుల్లల చెరువు మండల కేంద్రాల్లో భోజన హోటళ్ళలో, పబ్లిక్ గానే అక్రమంగా మద్యం అమ్మకాలు,మద్యపానం జరుగుతున్నా పోలీసులు పట్టించుకున్న దాఖలా ల్లేవు. పోలీసులు కూడా గట్టిగా హెచ్చరించిన దాఖలాలు తక్కువేననే విమర్శలున్నాయి.ఈ విషయాలపై జిల్లా ఎస్పీ స్పందించి అక్రమంగా మద్యం విక్రయాలు,వ్యాపారం చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొనేలా చూడాలని మహిళలు కోరుతున్నారు.

## నిరంతరం అధ్యయనం నేటి సమాజానికి అవసరం...

ప్రముఖ వైద్యులు, జి ఎస్ ఎల్ హాస్పిటల్ అధినేత గన్ని భాస్కరరావు




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) :ప్రస్తత నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ గన్ని భాస్కరావు పిలుపు నిచ్చారు శుక్రవారము ఉదయం స్థానిక కంబాల చెరువు హైటెక్ బస్ స్టాండ్ వద్ద విశాలాంధ్ర బుక్ హౌస్ బస్సు ను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గన్ని భాస్కరావు మాట్లాడుతూ నిరంతరం అధ్యయనం చేయడం, నిత్య విద్యార్థులగా ఉండడం నేటి యువతీ యువకులు ఆదర్శంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావులు నిరంతరం అధ్యాయం చేస్తూనే తమ మేధస్సును కాపాడుకుంటారని, తెలియని విషయాలు అధ్యయనం చేయడం ద్వారా బుక్స్ చాలా ఉపయోగకరమని, ఏ గ్రాడ్యుటి చదవాలన్న, మత బోధనలు చేయాలన్న, వాదించాలన్న, వైద్యం చేయాలన్నా, బోధించాలన్న నిరంతరం అధ్యయనం అనేది చాలా ప్రాముఖ్యమని, ఇలాంటి అధ్యయనాల మేధవ శక్తి కలిగి ఉంటారని ఆయన అన్నారు. రాజమండ్రి లో విశాలాంధ్ర బుక్ హౌస్ బస్సులో ప్రజలకు కావాల్సిన అన్ని రకముల పుస్తకములు అందుబాటులో ఉన్నాయని, విశాలాంధ్ర వందేళ్ళ కాలం నుండి ఈ పుస్తకాల ప్రచురణ జరుగుతున్నాయని, ఇలాంటి పుస్తకాలను ప్రజలు కొనుగోలు చేసి మరింత అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడతూ ఈ బుక్ స్టాల్ లో చరిత్ర, తెలుగు సాహిత్యం, బాల సాహిత్యం, ఆధ్యాత్మికత, సైన్స్ అండ్ టెక్నాలజీ, వివిధ రంగాల ప్రముఖుల జీవిత చరిత్రలు, మరియు ప్రముఖ పుస్తక ప్రచార సంస్థలు ఎమ్మెస్కో, పెంగ్విన్, జై కో, రిమ్, గీతా ప్రెస్, భూమి బుక్ ట్రస్ట్ తదితర ఆంగ్ల తెలుగు ప్రచారణ సంస్థల పుస్తకాలు ఉన్నట్లు తెలిపారు. కొన్న అన్ని పుస్తకాలు పుస్తకాలపై 10% తగ్గించబడుతాయని మధు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జట్లా సంఘము అధ్యక్షులు కె రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు, జట్లసంఘము కార్యదర్శ సప్పు రమణ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు టి నాగేశ్వరరావు పేపర్ మిల్ నాయకులు కె రామకృష్ణ భద్రరావు, జి ఏ రామారావు , ఆటో యూనియన్ నాయకులు రామచంద్ర రావు, సాయి, డీఎచ్పీఎస్ సాగర్, విశాలాంధ్ర బుక్ హౌస్ ఇచార్జ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

ఇచ్చిన ప్రతి హామీ అమలు జరుగుతుంది

ఇది ప్రజలు భవిష్యత్ కోసం ఎన్నుకున్న మంచి ప్రభుత్వం



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం వడ్లపూడి 87 వార్డ్ రాష్ట్రంలో అరాచక పాలన నుండి విముక్తి కి రాష్ట్ర అభివృద్ధి కి ప్రజలు భవిష్యత్ కోసం ఆలోచించి ఎన్నుకున్న మంచి ప్రభుత్వం అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం జీవీఎంసీ 87 వార్డు వడ్లపూడి వడ్లపూడి సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,స్థానిక కార్పొరేటర్ బోండా జగన్నాధం మాట్లాడుతూ మంచి ప్రభుత్వం లో అభివృద్ధి కి మొదటి స్థానం ఉంటుంది అని 100 రోజుల్లో రాష్ట్రం వైపే అందరూ



చూసేలా ప్రభుత్వం పాలన ఉందని, కొన్ని రోజుల్లోనే వార్డు అభివృద్ధి లో ప్రధమ స్థానం లో ఉండేలా కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రజా నాయకులు ప్రజల్లో ఉంటారని, గత నాయకులు పాలన చూసి ప్రజలు ఎటువంటి మార్పు కోరుకున్నారో ప్రజలే చూసారని అన్నారు. 7 పదులు దాటిన నాయకులు విజయవాడ ముంపు ప్రాంతాల్లో ఎలా ఉన్నారో ప్రజలే చూసారని, దృఢ సంకల్పం తో ఉన్న నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు. వార్డు అభివృద్ధి కి పూర్తి సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు లకరాజు సోమరాజు, సిరసపల్లి కనకరాజు, విజయరామరాజు, డీవీ అప్పారావు,కె. కన్నారావు,కె.శ్రీనివాస్ వర్మ రమణమూర్తి,జి. వెంకునాయుడు,బి. అప్పలస్వామి, జాన్ రమేష్,కృష్ణ, రాంబాబు, ఈశ్వరరావు, కనక సత్యం, ఇంద్ర ప్రియదర్శిని,నాగేశ్వరరావు,ఆనంద్ కుమార్,శ్రీను, మాటూరి రాము,జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల ప్రాంతంలో నేరుగా పరిహారాన్ని వారి ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం మాది ఉమా



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : 64వ డివిజన్ కండ్రిక సాయి బాబా గుడి వద్ద గల లగడపాటి కళ్యాణమండపం నందు 3 వంట గ్యాస్ సిలిండర్లు' ఇస్తామని గత ఎన్నికల్లో చంద్రబాబు మహిళలకు హామీ ఇచ్చారు అని, ఆ హామీని నిలబెట్టుకుంటూ ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు పథకాన్ని దీపావళి నుంచి ప్రారంభించనున్నారు అని. వరదలకు తీవ్రంగా నష్టపోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం




బుధవారం పరిహారం విడుదల చేసింది అని ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, బాధితులకు ఈ పరిహారాన్ని నేరుగా వారి ఖాతాల్లోకే జమ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలు, బుడమేరు వరదలకు విజయవాలోని పలు ప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు తీవ్రంగా నష్టపోయారు అని,మొత్తం 16 జిల్లాల్లో ఆస్తులకు, పంటలకు నష్టం జరిగింది అని. నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందజేయడానికి ప్రభుత్వం ఎన్యుమరేషన్ పూర్తి చేసి. బాధితులకు నష్ట పరిహారం ప్యాకేజీని సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే వారి అకౌంట్ లో వేశారు అని. వరదల్లో నష్టపోయిన వాహనాలకు బీమా చెల్లింపు కార్యక్రమం కూడా ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పరసా అశోక్,పరుచూరి ప్రసాద్,మాజీ కార్పొరేటర్ కాకు మల్లికార్జున్,పలగాని భాగ్యలక్ష్మి, సూరవరపు నాగరాజు,గుమ్మడి కృష్ణారావు,వెంకటేశ్వరరావు,లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే సుజనా ఆర్థిక సాయం



విజయవాడ (శుభోదయం న్యూస్ )పశ్చిమ రిపోర్టర్ : శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ సుజన చౌదరి ఆదేశాల మేరకు 51 వ డివిజన్ కొత్తపేటలో అనారోగ్యంతో బాధపడుతున్న గొరుసు నాని కి ఆర్థిక సాయం అందించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన గొరుసు నాని పక్షవాతంతో బాధపడుతున్నాడని చికిత్స నిమిత్తం సాయం అందించాలని 51 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు కుంచం దుర్గారావు సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది ఆర్థిక సాయం అందించారు. కార్యకర్తలకు కూటమి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే సుజనాకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏపీ అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది దగ్గుబాటి పురంధేశ్వరి




విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో ఆర్థికంగా బలోపేతం చేయడానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. భవానిపురం లోని ఎస్ కన్వెన్షన్ సెంటర్ లో శుక్రవారం బిజెపి సభ్యత్వాల నమోదు కార్యక్రమం నేపథ్యంలో బిజెపి నాయకులు, శ్రేణులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 18 కోట్ల సభ్యత్వాలను నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి ఆవిర్భవించిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు సెప్టెంబర్ 2 నుంచి జాతియ స్థాయిలో ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమం లక్ష్యాన్ని నిర్దేశించుకొని విజయవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. బిజెపి సిద్ధాంతం ప్రకారం ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి సభ్యులందరూ తమ సభ్యత్వలను పునరుద్ధరించుకోవాలని సూచించారు. అక్టోబర్ 15 వరకు జరిగే ఈ సభ్యత్వ నమోదు కార్యాశాలలో బిజెపి శ్రేణులు అందరూ ఉత్సాహంగా పాల్గొని కొత్త సభ్యత్వాల నమోదును వేగవంతం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ సమర్ధవంతమైన పాలనలో ప్రజలందరూ స్వచ్ఛందంగా బిజెపి లో సభ్యులుగా చేరడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఐదేళ్ల వైసిపి అరాచక పాలనలో ఇసుక కుంభకోణం, మద్యం మాఫియా, భూ కబ్జాలతో ఆకాశమే హద్దుగా అవినీతి పాలన జరిగిందని ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వ హయాంలో తిరుపతి శ్రీవారి లడ్డు తయారీ లో కల్తీపై హిందువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సిట్ విచారణకు ఆదేశించిందని నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 12500 కోట్ల రూపాయల నిధులు, రాజధాని అమరావతికి 15000 వేలకోట్ల రూపాయలు అనంతపురం టు అమరావతి ఎక్స్ ప్రెస్ హైవే కి 29000 వేల కోట్ల రూపాయల నిధులను అందించామన్నారు. అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని లాభాల బాటలో తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. ఏపీకి రైల్వే జోన్ అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ హక్కుగా భావిస్తున్న అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అందాల్సిన 27 పథకాలను గత వైసిపి ప్రభుత్వం రద్దుచేసి ఆర్థిక సంఘం నిధులను కూడా దారి మళ్ళించిందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 13వేల గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రికార్డును నెల నెలకొల్పారన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లో ఆర్థికంగా, బలోపేతం చేయడానికి ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. పురందేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిజెపి జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, జాతీయ కార్యవర్గ సభ్యులు కృష్ణదాస్, ఏపీ ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, జయప్రకాశ్ నారాయణ, మట్టా ప్రసాద్ , మీడియా సెల్ కన్వీనర్ పాతూరి నాగభూషణం, ఎన్టిఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు హనుమంతరావుకు ఘనంగా సన్మానం




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): వలేటివారిపాలెం,మండలంలోనిఎంపీ యుపి అయ్యవారిపల్లి పాఠశాల నందు ఎస్జీటీగా పనిచేస్తున్న ఎం. హనుమంతరావుకుపాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా ఘనంగా సత్కరించారు .గ్రామ సర్పంచి దేగా బుజ్జిమాట్లాడుతూ విద్యార్థుల, గ్రామస్తులతో అనేక మంచి కార్యక్రమాలు చేస్తూ మంచి మన్ననలు పొందినటువంటి వారికి ఈ గౌరవం రావటం సంతోషించదగ్గ విషయమని అన్నారు. గ్రామ ఉపసర్పంచి కొండలరావు మాట్లాడుతూ ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పి మమ్మలందరిని తీర్చిదిద్దునందుకు వారికి కృతజ్ఞతలు అని చెప్పా రు .గ్రామ యువ నాయకులు వేమూరి రాజా, ఆవుల నరేష్ పాలేటి కొండయ్య, టంకం కొండలరావు పూర్వ విద్యార్థులు అందరికీ మంచి విద్యాబుద్ధులు నేర్పి మంచి స్థాయిలోకి వెళ్లడానికి ప్రధాన కారకుడు హనుమంతరావు అని కొనియాడారు.మండల ఎంఈఓ లు రవి కుమార్, మల్లికార్జున , ఈ కార్యక్రమానికి హాజరైనకార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుటకు తమ వంతు సహకారాన్ని అందించారు. అనంతరం గ్రామములోని యువకులు పెద్దలు, ఉపాధ్యాయులు , బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చుండి సర్పంచి సతీష్ ,మండల విద్యాశాఖ అధికారులు ,పాఠశాల ఉపాధ్యాయ మిత్రులు, బంధుమిత్రులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశా రు.తరువాత ఇటీవల మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు , జల్లి తిరుమల రావు ,ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

## వైసీపీ శ్రేణులకు సమాచారం కందుకూరు మండలం మరియు పట్టణ స్థాయిలో




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): రేపు అనగా తేదీ 28.09.24. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు గౌరవనీయులు కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు శ్రీ బుర్రా మధుసూధనరావుఆదేశాల మేరకు కందుకూరు పట్టణంలోని స్కందపురి జనార్ధన స్వామి దేవాలయమునందు ఉదయం 9:00 గం లకు పూజా కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి మండలంలోని జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు సీనియర్ నాయకులు వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధులు అందరూ కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా తెలియజేస్తున్నారు. కావున ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు ప్రతినిధులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రార్ధన.

## ఎమ్మెల్యేకు 93,396/- విరాళాలు అందజేత



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారి పిలుపుతో.... విజయవాడ వరద బాధితులకు తమవంతుగా పలువురు సాయంచేస్తూ దాతృత్వం చాటుకుంటున్నారు. జూనియర్ కాలేజీ అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి 48, 396/- చెక్కును వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యే గారికి అందజేశారు..బద్దిపూడి గ్రామానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ చేజర్ల శ్రీనివాసులు రెడ్డి - 10,000/-కందుకూరు పట్టణానికి చెందిన..పిరతల బాలాజీ -10,000/-పువ్వాడి రమేష్



5,000/-పువ్వాడి నరసింగరావు 5,000/-మాదాల మాల్యాద్రి 5,000/-మాదాల నరసింగరావు 5000/-గనిపినేని వెంకటరావు 5,000/-ఈరోజు ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారికి తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో అందించారు.మొత్తంగా ఈ రోజు 93,396/- విరాళాలను దాతలు అందజేయడం జరిగింది.వీరందరినీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి చిరునామా యోగా - షణ్ముఖ శివచంద్ర

కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ఆధునిక ప్రపంచంలో యోగా ఆరోగ్యానికి చిరునామా



అని హైదరాబాద్ కు చెందిన యోగా శిక్షకులు షణ్ముఖ శివచంద్ర పేర్కొన్నారు. కందుకూరు లోని శుక్రవారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని యోగ అవగాహనపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పోటీ ప్రపంచంలో ఏ వయస్సు వారికైనా ఒత్తిడిని జయించడానికి ఏకైక సాధనమార్గం యోగాయే నాన్నారు. శరీర బాహ్యభాగాలను శుభ్రం చేసినట్లు అంతర్భాగాలను కూడా శుద్ధి చేయడం ద్వారా సర్వవ్యాధులను నివారించుకోవచ్చని ఆయన పలు ఉదాహరణలతో వివరించారు. గోరువెచ్చని నీరు నిత్యం సేవించడం ద్వారా జీవక్రియలు సజీవంగా జరుగుతాయని శాస్త్రోక్తంగా నిరూపితమైందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సభలో టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకాశం చదువుల కార్కానా మాత్రమే కాదనేందుకు ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు బాహ్య



ప్రపంచానికి పరిచయం చేస్తుంటామన్నారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ తమ విద్యార్థులు జాతీయ,రాష్ట్రస్థాయిలో వివిధ పోటీలలో విజేతలుగా నిలవడం పలు రంగాల్లో నిపుణులతో శిక్షణ ఇప్పించడమే కీలకమన్నారు. యోగ ప్రక్రియలో తమ విద్యార్థులను చైతన్యపరిచిన షణ్ముఖ శివచంద్రను యాజమాన్యం,అధ్యాపకులు,విద్యార్థులు శాలువాతో సత్కరించారు. “ది లైఫ్ ఆఫ్ మోడరన్ యోగి” పోస్టర్ ను, వీడియో డాక్యుమెంటరీని కరస్పాండెంట్ తో షణ్ముఖి శివచంద్ర ఆవిష్కరింప చేశారు. ఫస్ట్ ఇయర్ ఓవరాల్ ఇన్ చార్జ్ జి.ప్రసాద్, హెచ్.ఓ.డి డాక్టర్ సూరియా, డాక్టర్ శైలేష్, ఎంబీఏ హెచ్.ఓ.డి డాక్టర్ కే.పావని, మ్యాథ్స్ ఇన్ చార్జ్ బాల బ్రహ్మచారి, హిమబిందులు నిర్వాహకులుగా వ్యవహరించారు.

## ఇందుకూరు పల్లెలో నీటి సమస్య పరిష్కారం



నల్లచెరువు, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని ఇందుకూరుపల్లెలో శుక్రవారం అధికారులు,ప్రజా ప్రతినిధులు నీటి సమస్యను పరిష్కరించారు.గ్రామ సభలో గ్రామస్తులు నీటి ఎద్దడి ఉందని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం మండల అభివృద్ధి అధికారి శకుంతల నూతన బోర్ మోటార్ ని అమర్చి నీటి సమస్యను పరిష్కరించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిషత్ గ్రామపంచాయతీ నిధుల ద్వారా ఈ బోరు మోటార్ అమర్చినట్లు పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడి పరిష్కరించడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు, స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతల చెరువు గ్రామ సర్పంచ్ స్వర్ణలత, రమణారెడ్డి,ఎంపిటిసి నారాయణస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బ్యాంక్ రుణాలు మాఫీ చేయాలి తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించి సిపిఎం నాయకులు



నల్లచెరువు, (శుభోదయం న్యూస్): రైతు బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం మండల తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సకాలంలో వర్షాలు పడక రైతులు వేసిన పంటలు చేతికి అందక విలవిలలాడిపోతున్నారన్నారుఅన్ని రకాల రైతులు బ్యాంకు లనుండి తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గత 29 ఏళ్లుగా వ్యవసాయం తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతోందన్నారు.కరువు విపత్తుల కారణంగా సకాలంలో వర్షాలు పడకపోవడంతో రైతులు పెట్టిన పంటలు పండకపోవడం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు.అంతో ఇంతో కొద్దిగా పండిన పంటలు పండిన మార్కెట్ లో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఖరీఫ్ సీజన్లో రైతులు తమ పొలాలను దుక్కి చేసి ఎరువాక చేశారన్నారు. కానీ సకాలంలో వర్షాలు పడక పోవడంతో పంటలు పండక ఎరువాక సాగు చేయడానికి తెచ్చిన అప్పులను తీర్చడానికి రైతులు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారన్నారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రతి రైతుకు 2.50 లక్షల రూపాయలు అప్పులున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వమిస్తున్న పావలా వడ్డీ,సున్నావడ్డి కూడా సక్రమంగా రైతుకు అందలేకపోతోందన్నారు.అంతే కాకుండా జిల్లా వ్యాప్తంగా రైతులు సుమారుగా పాడి పశువులపై ఆధారపడి పాలను విక్రాయిస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు.పాలకు సరైన గిట్టుబాటు ధర లేక పాడి పరిశ్రమలో రైతులు ఇబ్బందుల పాలు అవుతున్నారన్నారు.తక్షణమే జిల్లా వ్యాప్తంగా ఉన్న 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.అన్నదాతల సాయం రూ.20 వేలఇవ్వాలన్నారు.ఖరీఫ్, రబి సీజన్ లో కరువు తూపానులతో నష్టపోయిన రైతులకు పంటల భీమా ఇవ్వాలన్నారు.జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు.ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయాలన్నారు.రైతుల వ్యవసాయ బోరు బావులకు మీటర్లు వద్దని, జిఓ నెంబర్ 22 ను రద్దు చేయాలన్నారు.భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా వాస్తావ సాగుదారులైన రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇవ్వాలని డైమండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం సభ్యులు శ్రీరాములు, మండల రైతుసంఘం కార్యదర్శి వెంకటస్వామి, పలువురు రైతులు వినతిపత్రం అందచేసిన వారిలో ఉన్నారు.

## జ్వలించే నిప్పుకణిక భగత్ సింగ్



రెంటచింతల(శుభోదయం న్యూస్): ఎదురు లేదనుకున్న బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచి దేశమాత విముక్తి కోసం విజయం, వీర మరణం అంటూ యువతను ఉత్తేజపరిచిన భగత్ సింగ్ జ్వలించే నిప్పుకణిక అని కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతలలో విప్లవ వీరుడు భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ విముక్తి కోసం 23 సంవత్సరాల చిరు ప్రాయంలోనే ఉరి కొయ్యలను ముద్దాడిన వీరస్వప్నం భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయమని అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛా కాంక్షను రగిల్చి,స్వరాజ్య సాధన పోరాటంలో ప్రాణాలొదిలిన భగత్ సింగ్ రెపరెపలాడే విప్లవ పతాక అని కొనియాడారు.స్వాతంత్ర్య విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత పాటుపడాలని, ఆయన దేశభక్తిని ఇనుమడింప చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ఎస్ పుల్లారెడ్డి, భాగ్యమేరీ, పిచ్చయ్య తదితర బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి నవరాత్రి రాట ఉడుపు.... ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో



కణితి యాదవ్ వీధిలో శ్రీ కృష్ణ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా రాట ఉడుపు కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, 87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలు అందరికీ ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని అభిలాషించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది దుర్గాదేవి మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు చేస్తున్న ప్రయత్నాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవర తాతరావు, కడుపుట్ల శ్రీను ఇసరపు అప్పలరాజు బొట్టా రవి, చొప్ప కృష్ణ, పల్లా దేముడు బొట్ట అర్జున్, చట్టి తాతారావు మహిళలూ, శ్రీకృష్ణ యాదవ్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టంగుటూరులో అక్రమ కట్టడాల కూల్చివేత!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): టంగుటూరు లోని ట్రంక్ రోడ్డుకు ఇరువైపులా అక్రమ కట్టడాలను స్థానిక పంచాయతీ రెవెన్యూ ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణలో శుక్రవారం తొలగింపులు జరిగాయి. గత కొన్ని ఏళ్ల నుండి ట్రాఫిక్ సమస్య నెలకొని ఉంది అనేది పాఠకులకు విధితమే. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా కట్టిన కట్టడాల కూల్చివేత ప్రాధాన్యత సంతరించుకుంది.

## పౌష్టికాహారంతోనే వ్యాధులు దూరం, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది

గోళ్ల పద్మజ,(సెక్టార్ సూపర్వైజర్)

కనపర్తి కృష్ణారావు, (ప్రధానోపాధ్యాయులు)





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పౌష్టికాహారంతో వ్యాధులు దూరం అని సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అంగన్వాడీ సెక్టార్ సూపర్వైజర్ గోళ్ళ పద్మజ అన్నారు.ఆమె అధ్యక్షతన మండలంలోని బొట్లగూడూరు సెక్టార్ పరిధిలోని తూర్పు కట్టకిందపల్లి అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా రాగులు,సొజ్జలు,గోధుమలు,జొన్నలు,చిరుధాన్యాలు అవి తింటే ఆరోగ్యం గా ఉంటారని ప్రతిఒక్కరూ వీటిని తప్పకుండా తినాలన్నారు. గర్భిణీలు, బాలింతలు పౌష్ఠికాహారం తీసుకోవడం వల్ల పుట్టపోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. బాలింతలు సైతం సమతులిత పౌష్టికాహారం తీసుకోవడం వాళ్ళ చంటి బిడ్డలకు తల్లి పాలు సమృద్ధిగా అందుతాయన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని లబ్ధిదారులు రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ గా మార్చాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పౌష్టికాహారమును చిన్నారులతోపాటు గర్భిణీ, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ తెరిసి ఉండాలని, లబ్ధిదారులకు పౌష్టికాహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమములో సెక్టారు స్థాయి కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఎం ఎస్ కె, డిజిటల్ అసిస్టెంట్, ఏఎన్ఎం, ఆశ, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యానికి దోహదపడుతాయి : సిస్టర్ పాలిన్




కనిగిరి ఆర్ సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలలో కనిగిరి దిరిశవంచ, కంచర్లవారిపల్లి లో జరిగిన క్రీడా పోటీలలో సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం



స్కూల్ విద్యార్థులు ట్రిపుల్ జంప్ ,షార్ట్ పుట్,హై జంప్, లాంగ్ జంప్,డిస్కస్ త్రో,జావలిన్ త్రో, కబడ్డీ, చెస్, ఖో ఖో, వాలీబాల్, షటిల్ బ్యాట్మెంట్ లలో అండర్ 14,అండర్ 17 పాల్గొని మండలం స్థాయిలో 50 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. నియోజకవర్గ స్థాయిలో తొమ్మిది మంది సెలెక్ట్ అయ్యారు.ప్రణీత్, గోపీచంద్, చైత్ర చెస్ లో డిస్ట్రిక్ట్ సెలెక్ట్ అయ్యారు. బి. రాజ్యలక్ష్మి ,పి. అభిషేక్, ఎం ఉపదేశ్, పి. హరీష్ జావలిన్ త్రో జిల్లా సెలెక్ట్. లాంగ్ జంప్ హెన్రీ పాల్ డిస్ట్రిక్ట్ సెలెక్ట్.అండర్ 17 ట్రిపుల్ జంప్ బాయ్స్ అభిషేక్, ఫిలిప్ డిస్ట్రిక్ట్ సెలెక్ట్,గర్ల్ అండర్ 17 జే. కీర్తన.లు ఎన్నిక అయ్యారు.హెచ్. ఎమ్ సిస్టర్ పౌలిన్, ప్రిన్సీ లు మాట్లాడుతూ క్రీడలు మరియు ఆటలు రోజువారీ జీవితంలో ముఖ్యమైన భాగం. ఆటలు మరియు క్రీడలు మనల్ని ఆరోగ్యంగా, శక్తివంతంగా మరియు స్నేహపూర్వకంగా ఉంచడానికి అనుకూలంగా ఉంటాయి.ఆరోగ్యకరమైన జీవనశైలి సానుకూల మనస్తత్వంతో ఎముకలు బలంగా మరియు శక్తివంతంగా ఉండాలంటే వ్యాయామాలు చాలా ముఖ్యం అని అన్నారు.వ్యాయామ ఉపాధ్యాయుడు బోయజ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన పోటీలలో 40 మంది సెలెక్ట్ అయ్యారు.ఈసంవత్సరం జరుగుతున్న పోటీలకు 50 మంది సెలెక్ట్ కావడం గర్వించదగ్గ విషయం అందుకు కారణం అయిన పేరెంట్స్, స్కూల్ సిబ్బంది హెచ్ ఎమ్ సిస్టర్ యొక్క సహకారం ఇలాగే విద్యార్థులలో ఉన్న క్రీడా సామర్థ్యంతో భవిష్యత్తు లో రాష్ట్ర స్థాయి లో జరిగే క్రీడలలో రానించగలరని వారు అన్నారు.మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన వారందరిని సిస్టర్స్ టీచర్స్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఎమ్ సిస్టర్ పౌలిన్, ప్రిన్సీ, బోయజ్ కుమార్, మిషక్ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం వెంగమాంబ సేవా సమితి 6 లక్షల 10 వేలు భూరి విరాళం



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):విజయవాడ నగరాన్ని ఇటీవల వరదలు ముంచెత్తడంతో నిరాశ్రయులైన ప్రజలకు వెంగమాంబ సేవా సమితి డొంక రోడ్డు వారు మానవతా దృక్పథంతో శుక్రవారం ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు కు 6 లక్షల 10 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. సేవా దృక్పథం కలిగిన వెంగమాంబ సేవా సమితి డొంక రోడ్డు వారిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు.గుర్రం వెంకటేశ్వర్లు, మాదాల శ్రీనివాసరావు, కల్లూరి రమణయ్య, సోమినేని శ్రీను, బత్తిన ప్రసాద్, తిరివీధి రమణయ్య (కరణం), తదితరులు విరాళం అందజేశారు.

## బి ఎస్ ఎన్ ఎల్ సేవల్లో నాణ్యత పెంచాలి




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):బి ఎస్ ఎన్ ఎల్ సేవల్లో నాణ్యత, నెట్ వేగం పెంచాలని కన్స్యూమర్ ఎడ్యుకేషన్ వర్క్ షాప్ లో సీనియర్ జర్నలిస్ట్ ఎం కే సూచించారు. శుక్రవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఎదురు గా ఉన్న భవనంలో బి ఎస్ ఎన్ ఎల్ వినియోగదారుల అవగాహన కార్యక్రమం జరిగింది. దీనిలో ఎం కే . బి ఎస్ ఎన్ ఎల్ సేవల కు సంభందించిన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో బి ఎస్ ఎన్ ఎల్ ఒంగోలు బాధ్యులు, వినియోగదారుల పాల్గొన్నారు.

## విలువలు కలిగిన జర్నలిస్టు 'కావూరి'
## సీనియర్ జర్నలిస్టు సుబ్బారావు సంస్మరణ సభలో వక్తలు





ఒంగోలు, (శుభోదయం న్యూస్): ఎన్నో ప్రజాసమస్యలను వెలుగులోకి తెచ్చి.. వాటి పరిష్కారానికి కృషి చేసిన విలువలు కలిగిన జర్నలిస్టు కావూరి సుబ్బారావు అని పలువురు వక్తలు కొనియాడారు. సీనియర్ పాత్రికేయులు కావూరి సుబ్బారావు నాలుగో వర్ధంతి సందర్భంగా ఒంగోలు, దిబ్బలరోడ్డులోని ఆయన నివాసం వద్ద సిపిఎం, కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సంతాప సభ ఏర్పాటుచేశారు.



ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అనేక అవినీతి అక్రమాలను కావూరి సుబ్బారావు తన కథనాలతో వెలుగులోకి తెచ్చారని, ఈ సందర్భంలో అక్రమార్కుల నుంచి ఎన్ని బెదిరింపులు వచ్చినా వెనకడుగు వేయలేదని పేర్కొన్నారు. నేటి పాత్రికేయులకు సుబ్బారావు ఆదర్శనీయులని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, జర్నలిస్టులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు. కావూరికి ఘన నివాళికావూరి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా ఒంగోలు, సంతపేటలోని శివం శరణాలయంలో ఒంగోలు నగర అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్వి బ్రహ్మం మాట్లాడుతూ నిబద్ధతగల జర్నలిస్టు కావూరి సుబ్బారావు అని పేర్కొన్నారు. ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా కమ్యూనిస్టుగా ఉండి.. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసిన వ్యక్తి కావూరి అని చెప్పారు. నగర అభివద్ధికి సూచనలు సలహాలు ఇచ్చే వారని, యువజన సంఘంలో విలువలతో పనిచేసి ఎంతో మందిని చైతన్యపరిచారని తెలిపారు. ఈ సందర్భంగా శివం శరణాలయంలోని వద్ధులకు, ఒంగోలు నగరంలో 300 మంది పేదలకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, నగర అభివద్ధి కమిటీ నాయకులు టి.భక్తసింగ్‌రాజు, బత్తుల ముసలారెడ్డి, కొల్లా మధు, మెజీషియన్ రామన్న, దన్నారపు మస్తాన్‌రావు, ఒంగోలు మురళీకష్ణ, వేణు చౌదరి, కావూరి సుబ్బారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేద యువత పెళ్లి ఖర్చులకు
## సూర్య శ్రీ ట్రస్ట్ 60వేలు ఆర్థిక సాయం




ఒంగోలు, (శుభోదయం న్యూస్): సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష ఆధ్వర్యంలో పేద యువతి వివాహ ఖర్చుల నిమిత్తం 60వేలు ఆర్థిక సాయం ఈరోజు ఒంగోలు ట్రస్ట్ కార్యాలయం నందు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ద్వారా అందజేయడమైనది.వివరాలు వెళ్ళితే ""ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామానికి చెందిన బూడిదల జక్కరయ్య సుధారాణి దంపతులు ఇద్దరు దివ్యాంగులు వారి కుమార్తె వివాహం నిమిత్తం ఆర్థిక సాయం కోసం సోషల్ మీడియా ద్వారా సూర్యశ్రీ ట్రస్టు సేవలు తెలుసుకొని సూర్య శ్రీ ట్రస్టు వారిని సంప్రదించి దివ్యాంగులైన మాకు ఏ విధమైన ఆస్తులు లేవు పెన్షన్ మీదే ఆధారపడి జీవిస్తున్నాము మా కుమార్తె వివాహం చేసుకొనుటకు ఆర్థిక స్తోమత లేక ఈరోజు ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ ను సంప్రదించగా మానవత్వంతో మా అమ్మాయి పెళ్లి ఖర్చులకు దాతల సహకారంతో 60000 ఇచ్చి ఆదుకున్నారు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము ఈ కార్యక్రమంలో జనసేన శ్రీనివాసరావు ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన -
## ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): పార్లమెంటరీ కమిటీ చైర్ పర్సన్ గా సిఫార్సు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం కూడా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ మరియు పట్టణ వ్యవహారాల పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా, తనను నియమించడంలో సిఫార్సు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, అందుకు సహకరించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా ఈ నియామకంలో తోడ్పాటునందించిన సహచర పార్లమెంట్ సభ్యులకు, ప్రకాశం జిల్లా మంత్రులకు, శాసనసభ్యులకు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలకు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులకు, నాయకులకు మరియు కార్యకర్తలకు ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఐ భీమా నాయక్ ను
## అభినందించిన ప్రకాశం ఎస్పీ ఏ ఆర్ దామోదర్




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా అర్ధవీడు పోలీస్ స్టేషన్ పరిధిలో 2018లో జరిగిన బాలుడు హత్య కేసు ను సమర్థవంతంగా కేసు దర్యాప్తు చేసి నేరస్తుడికి శిక్ష పడేలా చేసిన ప్రస్తుత పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ ను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను (జి.ఎస్.ఇ) అందించారు. ఈ సందర్భంగా ఎస్పి దామోదర్ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.

## మానవత్వం చాటుకున్న పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం బీమా నాయక్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి చెందిన కారు డ్రైవర్ గా జీవనం సాగిస్తున్న దేవనపల్లి అనిల్ కుమార్ ఆచారి పచ్చకామెర్ల వలన లివర్, కిడ్నీలు దెబ్బతిని నెల్లూరులోని ఓ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సమాచారం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ కు సమాచారం అందగా వెంటనే మానవత్వంతో స్పందించి కష్ట సమయంలో తన వంతు సాయం అందించాలనే దృక్పథంతో బాధితుని భార్య నాగలక్ష్మి కి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించి తన గొప్ప మనసును చాటుకున్నాడు. సిఐ స్పందించిన తీరుకు పట్టణంలోని పలువురు ఆయనను అభినందించారు.


## మంత్రి నారా లోకేష్ ను
## మర్యాదపూర్వకంగా కలిసిన దామచర్ల సత్య!



టంగుటూరు (శుభోదయం న్యూస్) : రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి మరియు మారి టైం కార్పొరేషన్ బోర్డ్ చైర్మన్ గా నియమితులైన దామచర్ల సత్య శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ను ఉండవల్లి లోని ఆయన స్వగృహంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు పార్టీ శ్రేణులు ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అదేవిధంగా రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయాలని దామచర్ల సత్యకు మంత్రి లోకేష్ సూచించినట్లు పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి.

## వరదల్లో నష్టపోయినా సాయం
## అందకుండా వైసీపీ కార్పొరేటర్ తప్పుదోవ

### విజయవాడ 38వ డివిజన్ కి చెందిన షేక్ నసీమా, షేక్ నగీనా తదితరులు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి ఫిర్యాదు



ఎన్టీఆర్ జిల్లా: (శుభోదయం న్యూస్) : విజయవాడ 38వ డివిజన్ కుమ్మరిపాలెం కరకట్ట ప్రాంతానికి చెందిన నసీమా అనే యువతి ఇటీవల వచ్చిన భారీ వరదల వల్ల తమ ప్రాంతంలో 300 ఇళ్లు నీట మునిగిపోయాయనీ, తీవ్రంగా నష్టపోయామనీ ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి వినతిపత్రం అందించారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం దగ్గర తమ బాధలు తెలుపుకొనేందుకు వచ్చిన నసీమా, ఇతర బాధితుల గురించి తెలుసుకొని వారితో శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడారు. ఆమెతోపాటు ఆ ప్రాంతానికి చెందిన నగీనా, విజయ, భవాని, సుధారాణి తదితరులు తామెలా నష్టపోయిందీ వివరిస్తూ, 38వ డివిజన్ కి చెందిన వైసీపీ కార్పొరేటర్ మాత్రం కుమ్మరిపాలెం కరకట్ట ప్రాంతం వరదల వల్ల ప్రభావితం కాలేదని అధికారులను తప్పుదోవ పట్టించారని ఫిర్యాదు చేశారు. తమ ప్రాంతం సేఫ్ జోన్ లో ఉందని నివేదిక ఇవ్వడంతో ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం రాలేదని వాపోయారు. వైసీపీ కార్పొరేటర్ ను నిలదీస్తే ఓట్లు వేసి గెలుపించుకున్న కూటమి ప్రభుత్వాన్ని అడగండి అంటూ తలబిరుసుగా సమాధానం చెప్పి వెళ్లిపోయాడని ఆవేదనతో కన్నీళ్లు పెట్టుకొన్నారు. తోటి వరద బాధితులతో సమంగా ప్రభుత్వం నుంచి పరిహారం అందించాలని కోరారు. ఉప ముఖ్యమంత్రివర్యులు స్పందించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు తక్షణమే వివరాలు పంపించి నసీమా, నగీనా, ఇతర మహిళలు తెలిపిన సమస్యపై తగిన చర్యలు తీసుకొనేలా చూడాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. 48 గంటల్లో బాధితులను ఆదుకునే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## ఆకాశంలో అద్భుతం
## 80 వేల సంవత్సరాల క్రితం కనిపించిన తోక చుక్క మళ్లీ భూమికి దగ్గరగా



స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్)శనివారం నాడు అనగా 28-0 9 -2024 తారీకు నాడు ఒక అరుదైన ఖగోళ సంఘటనకు సాక్ష్యం కానున్నాం. దాదాపు 80 వేల సంవత్సరాల క్రితం కనిపించిన తోక చుక్క మళ్లీ భూమికి దగ్గరగా రానుంది. ఈ తోక చుక్కను ఖగోళ శాస్త్రవేత్తలు (తుసిస్తాన్ అట్లాస్)అని పిలుస్తున్నారు. ఇది సూర్యుడికి దగ్గరగా వచ్చినప్పుడు ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఈ తోక చుక్కను మన కళ్లతోనే చూడవచ్చు, ఎలాంటి ప్రత్యేక పరికరాలు అవసరం లేదు. అయితే, బైనాక్యులర్ లేదా టెలిస్కోప్ ఉపయోగిస్తే మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ తోక చుక్కను చూడటం మన జీవితకాలంలో ఒక అరుదైన అవకాశం. ఈ తోక చుక్కను చూడటానికి ఉత్తమ సమయం తెల్లవారుజామున ఉంటుంది. ఆకాశం మేఘావృతం కాకుండా ఉంటే, ఈ తోక చుక్కను స్పష్టంగా చూడవచ్చు. ఈ సంఘటనను మిస్ అయితే, మళ్లీ చూడటానికి 80 వేల సంవత్సరాలు వేచి ఉండాల్సి ఉంటుంది. ఈ తోక చుక్కను చూడటం ఖగోళ శాస్త్రవేత్తలకు మాత్రమే కాకుండా, సాధారణ ప్రజలకు కూడా ఒక అద్భుతమైన అనుభవం అవుతుంది. ఈ అరుదైన సంఘటనను మనం మిస్ కాకుండా చూడటం చాలా ముఖ్యమని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.ఈ తోక చుక్కను చూడటం ద్వారా మనం ఖగోళ శాస్త్రంలో ఉన్న అద్భుతాలను అనుభవించవచ్చు. ఇది మనకు ప్రకృతి యొక్క మహిమను గుర్తు చేస్తుంది.

## జగన్ ను వదిలేయండి-
## ఒక ముఖ్యమంత్రి పవన్ మరో సంచలనం




స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్) విజయవాడ:ఏపీలో తిరుమల లడ్డూ వివాదం తెరపైకి వచ్చాక మాజీ సీఎం వైఎస్ జగన్ ను టార్గెట్ చేస్తూ దూకుడుగా వ్యాఖ్యలు చేస్తున్న ఎన్డీయే కూటమి పార్టీలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బ్రేక్ వేశారు.లడ్డూ వివాదం తర్వాత వైఎస్ జగన్ తిరుమల దర్శనం కోసం ఇవ్వాల్సిన డిక్లరేషన్ విషయంలో దూకుడుగా వ్యాఖ్యలు చేస్తున్న ఎన్డీయే కూటమి పార్టీల నాయకులకు అడ్డుకట్ట వేసేలా పవన్ కీలక సూచన చేశారు. దీంతో ఇప్పుడు పవన్ వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి.రేపు తిరుమల దర్శనానికి వస్తున్న వైఎస్ డిక్లరేషన్ ఇవ్వకపోతే అడ్డుకుంటామని బీజేపీ నేతలు హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్ స్పందించారు. ఇది హిందువుల అంతర్గత వ్యవహారమని, వ్యక్తులను, అన్య మతాలను లక్ష్యంగా చేసుకొని మాట్లాడవద్దని ఆయన సూచించారు. జగన్ తిరుమల యాత్రలో డిక్లరేషన్ అనేది టీటీడీ చూసుకొనే ప్రక్రియ అన్నారు. ఆ ప్రక్రియపై కూటమి పక్షాలు ప్రత్యేకంగా మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు.డిక్లరేషన్ ఇస్తారా లేదా, ఆలయ సంప్రదాయాలు, మర్యాదలు, నిబంధనలు పాటిస్తారా లేదా అనేది వెళ్ళే వ్యక్తి విచక్షణకు వదిలేయాలన్నారు. అధికారులూ బాధ్యత గుర్తెరగాలి.

## నేడు ప్రత్యేక పూజల్లో పాల్గొనున్న -
## మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయ దుర్బుద్ధితో, అబద్ధాలతో చేసిన అసత్య ప్రచారాలను ఖండిస్తూ, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మహా ప్రసాదం తిరుపతి లడ్డులో, జంతువుల కొవ్వుతో కల్తీ చేసినట్లు మాట్లాడి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విశిష్టతను అపవిత్రం చేసినందుకు, నారా చంద్రబాబు నాయుడు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు, మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మరియు కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ నేడు (శనివారం) టంగుటూరు లోని పోలేరమ్మ తల్లి దేవాలయంలో సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా పేర్కొన్నారు.

## ఇప్పుడు నడుస్తున్నదంతా
## పవర్ పాలిటిక్సే.. గడ్కరి చురకలు



ఛత్రపతి శంభాజీనగర్: నడుస్తున్న రాజకీయాలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి నిశిత వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలంటే ఒకప్పుడు సామాజిక సేవగా, దేశ నిర్మాణంగా, అభివృద్ధికి మారుపేరుగా ఉండేవని, ఇప్పుడు రాజకీయాలు మారిపోయాయని అన్నారు.నడుస్తున్నదంతా పవర్ పాలిటిక్సేనంటూ చమత్కరించారు. ఛత్రపతి శంభాజీనగర్‌లో శుక్రవారం జరిగిన రాజస్థాన్ గవర్నర్ హరిభావు బగాడే సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్ కర్యకర్తగా తాను పనిచేసినప్పటి రోజులను గుర్తుచేసుకుంటూ అప్పట్లో తామెన్నో అవాంతరాలు ఎదుర్కొన్నట్టు చెప్పారు. తగిన గుర్తింపు కానీ, గౌరవం కానీ ఉండేవి కావన్నారు.పార్టీ కార్యకర్తగా తాను 20 ఏళ్ల పాటు విదర్భలో పనిచేశానని, అప్పట్లో తమ ర్యాలీలపై జనం రాళ్లు కూడా రువ్వేవారని, ఎమర్జెన్సీ తర్వాత ప్రచారం కోసం తాను ఉపయోగించే ఆటోను కూడా కొందరు తగులబెట్టారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు వేలాది మంది ఇక్కడకు వచ్చి తన మాటలు వింటున్నారని, అయితే ఈ పాపులారిటీ తనది కాదని, ప్రాణాలను కూడా లెక్కచేయకుండా కష్టపడిన హరిభావు భగాడే వంటి కార్యకర్తలదేనని అన్నారు. పార్టీ నుంచి ఏదైనా పొందినప్పుడు పనిచేయడంలో విశేషమేమీ లేదని, పార్టీ ఏమీ ఇవ్వకపోయినా అహరహం శ్రమించేవాడే మంచి కార్యకర్త అని నిర్వచనం చెప్పారు.

# అవాలతో కొండ లక్ష్మణ్ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి

## ఘన నివాళులు అర్పించిన రామకోటి రామరాజు

## దేశం గర్వించదగ్గ నేత కొండ లక్ష్మణ్




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ఉద్యమ శిఖరం, స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా వినూతంగా అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రాన్ని చిత్రించి శుక్రవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ విముక్తికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు, ఉద్యమ జీవి కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. గాంధీ స్ఫూర్తితో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. దేశం గర్వించదగ్గ నేత. అయన కళలు కన్న ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని కోరారు.

# ఈనెల 30 న జరిగే

## జిల్లా కలెక్టరేట్ ధర్నానుజయప్రదం చేయండి

## జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి



రామగుండం, సెప్టెంబర్27, (శుభోదయం న్యూస్) : సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో అర్జీ-1లోని శివాజీ నగర్, గాంధీ నగర్,ఉదయ్ నగర్ జోన్లలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈసందర్భంగా వేల్పుల కుమారస్వామి ఎస్.సి.కే.ఎస్.రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 30 వ తేదీన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం




జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అందరూ తప్పకుండా పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.సింగరేణిలో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పనికి తగ్గ వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వేతనాలు పెంచుతామని,హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పిస్తామని,ఇతర సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్న ఇంకా వేతనాలు పెంచలేదని అన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన 22 జీ.ఓ. ను గెజిట్ చేసి సింగరేణిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2022 లో జరిగిన 18 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వంకు సింగరేణి లేఖ రాసిందని దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కార్మికుల కుటుంబ సభ్యులందరికీ వైద్య సదుపాయం కల్పించాలని అన్నారు. సింగరేణి లాభాల్లో అన్ని సెక్షన్ల కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా 5000 రూపాయలు ఇవ్వాలని అన్నారు.అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి డిమాండ్ చేశారు. ఇంకా పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 30న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజు,రాజేశ్వరి,వసంత,చిలకమ్మ,ప్రసాద్,కాళీ,గోవింద్,రమేష్,జయ లక్ష్మి,సాయి,శేకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీయం రేవంత్ రెడ్డికి

## సింగరేణీ మారుపేర్ల భాదితుల పోస్టు కార్డుల ఉద్యమం

## నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్



రామగుండం, సెప్టెంబర్27, (శుభోదయం న్యూస్): గోదావరిఖని పట్టణంలోని సూర్యనగర్ ప్రదాన తపాలా కార్యాలయం వద్ద సింగరేణి మారుపేర్ల తో ఇబ్బందులను ఎదుర్కొంటున్న కార్మిక వారసుల సమస్యలను పరిష్కరించాలని పోస్టు కార్డుల ద్వారా సీయం రేవంత్ రెడ్డికి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ " సింగరేణి సంస్థలో కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని పనిచేసి, సంస్థ అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించి, రిటైర్ అయిన కార్మికులు, వారిపై ఆధారపడ్డ వారి కుటుంబ సభ్యులు, వారి వారసులు మారు పేర్ల వలన ఉద్యోగాలు రాక, పెన్షన్లకు నోచుకోక, వైద్య సదుపాయాలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, భూపాలపల్లి బొగ్గు బావుల మీద సభలో సీయం రేవంత్ రెడ్డి ప్రస్తుత మంత్రుల సమక్షంలో, కార్మిక నాయకుల సమక్షంలో, కార్మికుల సమక్షంలో మారుపేర్ల సమస్యను మానవీయ కోణంలో వన్ టైమ్ సెటిల్మెంట్ క్రింద పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఈ మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని సీయం రేవంత్ రెడ్డి ని కోరుతూ పోస్టు కార్డులు పంపడం జరిగిందని" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు, మొలుగూరి మహేష్, నాగుల శివకుమార్, సుందిళ్ల సూర్య, కుమ్మరి నాగార్జున, సింగరేణి మారుపేర్ల బాదితులు లక్క శ్రావణ్, పాతపల్లి హరీష్, దొమ్మేటి రాజు, బొమ్మక కార్తీక్, వేగోళపు సునీల్, పొన్నం వెంకటేష్, పల్లె సంతోష్, బొమ్మక రాజయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరపాలక సంస్థ

## కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



గోదావరిఖని టౌన్: సెప్టెంబర్27,(శుభోదయం న్యూస్ ):కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్ , కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్ , కన్నూరి సతీష్ కుమార్ , సెక్రెటరీ రాజు, ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ పి వి రామన్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , నగర పాలక సంస్థ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి

## నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రామగుండం(శుభోదయం న్యూస్ ):స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులు అర్పించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వివేక్, మైనంపల్లి రోహిత్, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ కాలనీలో

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



గోదావరిఖని టౌన్:(శుభోదయం న్యూస్ ):రామగుండం నియో వర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించాము.. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అనుమ సత్యనారాయణ, 8%అఅ%% కాలనీ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్ మరియు రామగుండం కార్పోరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి బూర్ల దామోదర్, ఉపాధ్యక్షులు ఆడెపు రవి, కాంగ్రెస్ మహిళా నాయకురాలు పోరండ్ల శారద, మహిళ సంఘం,పోపా సంఘం మరియు యువజన సంఘం అధ్యక్షులు మాటేటి సతీష్, ప్రధాన కార్యదర్శి బొద్దుల వేణు పాల్గొన్నారు.

# ఎన్నికల అక్షరాస్యత క్లబ్ ధ్వారా

## ఓటింగ్ విధానాలు గురుంచి ఆవగాహన కార్యక్రమం




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సిబిఐటిలో గల ఎన్నికల అక్షరాస్యత క్లబ్ (ఈఎల్ సి) ఈ రోజు ఎన్నికల ప్రక్రియ, ఓటరు నమోదు, ఓటింగ్ విధానాలు, సమాచార నిర్ణయం తీసుకోవడం యొక్క ప్రాముఖ్యత మరియు ప్రజాస్వామ్యంలో ఎన్నికల యొక్క ప్రాముఖ్యత గురుంచి కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు హాజరైరు మరియు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు పట్టుకొమ్మలు లాంటివి. అందువల్ల మనమందరం ఓటరు నమోదు మరియు ఓటు హక్కును వినియోగించుకోవాలిని సూచించారు. ఈఎల్ సి కన్వీనర్ డాక్టర్ జిఎన్ఆర్ ప్రసాద్ ప్రసంగిస్తూ ఎన్నికల అక్షరాస్యత క్లబ్ ద్వారా ఓటింగ్ విధానాలపై అవగాహన కార్యక్రమలు గత 4 సంవత్సరాలు గా చేస్తున్నాము. ఈ కార్యక్రమలు విద్యార్థులకు తమ ఓటు హక్కు, ఎన్నికల విధానం, మరియు ఓటింగ్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తునాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి కోఆర్డినేటర్ శ్రీ కౌశిక్ చెట్టి మరియు ఇతర విద్యార్థుల పాల్గొన్నారు.

# పాదయాత్రగా..ఏడుపాయకు స్వాములు



పాపన్నపేట, (శుభోదయం న్యూస్ ):భవాని మాల ధరించి దీక్ష చేపట్టిన స్వాములు 65 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి ఏడుపాయలకు శుక్రవారం చేరుకున్నారు.నారాయణఖేడ్ మండలం కొండాపూర్ సంగ్రహం



మహారాజ్ ఆశ్రమం నుండి పదిమంది భవాని మాత మాల ధరించిన స్వాములు వనదుర్గ భవాని అమ్మవారి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరారు.కాగా పాపన్నపేట మండలం బాచారం గ్రామానికి చేరుకోగానే భజరంగ్ దళ్ నాయకులు బొలకృష్ణ ఆధ్వర్యంలో స్వాములకు పండ్లను అందజేశారు.పాదయాత్రగా అమ్మవారి క్షేత్రం చేరుకోవడం చాలా సంతోషంగా ఉందని స్వాములు అన్నారు.

# అవార్డులు..అందజేత



పాపన్నపేట, (శుభోదయం న్యూస్): శుక్రవారం ప్రపంచ పర్యటక దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఫోటోలకు ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించారు.ఈపోటీలలో మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన పుత్ర



శ్రీకాంత్ కు మెదక్ జిల్లా ఉత్తమ అవార్డు దక్కగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు మెమొంటోను అందుకున్నారు.శుక్రవారం నాడు పర్యటక దినోత్సవం పురస్కరించుకొని జిల్లాస్థాయి ఫోటోగ్రాఫర్ల పోటీలు నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న చారిత్రక స్థలాలు,పర్యటక కేంద్రాలు ఏకో టూరిజం అంశాలపై ఫోటోలు తీయించారు.పాపన్నపేట చెందిన శ్రీకాంత్ ఏడుపాయల క్షేత్రం లక్ష్మీనగర్ కమాన్ నుండి ఏడుపాయల వరకు 7 కిలోమీటర్లు క్షేత్రానికి వెళ్లే దారిలో ఏడు రోడ్డు మలుపులు ఏడు నది పాయలను ప్రత్యేకంగా ఆకర్షణీయమైన ఫోటోలు తీయడం ద్వారా జిల్లాలో ఉత్తమ అవార్డు దక్కింది.ద్వితీయ బహుమతి మెదక్ చెందిన ఈశ్వర్ తృతీయ బహుమతి దర్శన్,నాల్గవ స్థానంలో పాపన్నపేట మండలం ఎల్లాపూర్ చెందిన ప్రతాప్ లు అవార్డులు అందుకున్నారు.

# అలుపెరుగనిపోరాట యోధుడికి ఘన నివాళి

## శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి అర్పించిన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్




పటాన్చెరు(శుభోదయం న్యూస్ ):కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ఆయనకు నివాళులు అర్పించారు. పటాన్ చెరు పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే అక్కడే




నిర్వహించిన అన్నదానం లో పాల్గొన్నారు. ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం మొదలు, తెలంగాణ తొలి, మలి తొలిదశ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర చాలా విశిష్టమైనదన్నారు. స్వరాష్ట్ర కల సాకారం కావడంలో బాపూజీ కృషి చాలా గొప్పదన్నారు. ఆయన స్ఫూర్తితోనే భవిష్యత్తులో తాము ప్రజల పక్షాన నిలిచి వారికి మెరుగైన సేవలు అందేలా పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నేతలు రమేష్, వంగరి అశోక్, రాములు, రాజు,స్థానిక నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## కోరే శంకర్ ను కులం పేరుతో దూషించి కొట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు



గోదావరిఖని టౌన్:(శుభోదయం న్యూస్ ):సింగరేణి కార్మికుడు, దళిత సంఘాల సీనియర్ నాయకుడు, కోరే శంకర్ ను ఎస్సీ మాదిగ కులం పేరుతో తిట్టి,, చెప్పులతో కొట్టిన వారిపై గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయింది, గత 14 రోజుల క్రితం (13,09,2024), తనను కులం పేరుతో తిట్టి కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కోరే శంకర్ ఫిర్యాదు చేయడం జరిగింది, సంబంధిత, పోలీస్ అధికారులు తన ఫిర్యాదు పై (కోరే శంకర్) నిర్లక్ష్యం



వహిస్తున్నారని భావించి, సి పి కి ఫిర్యాదు చేశారు (సిపి అందుబాటులో లేనందున అడ్మిన్ డిసిపి గారికి ఫిర్యాదును అందజేశారు) అంతేకాకుండా హైదరాబాదులో డీజీపీ జితేందర్ కి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య కి, కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ కి, మానవ హక్కుల కమిషన్ అధికారికి,, తన పరిస్థితిని వివరిస్తూ ఈనెల 24వ తేదీన ఫిర్యాదు చేశారు, తనను చెప్పులతో, కొట్టి కులం పేరుతో దూషించిన వారిపై కేసు పెట్టకుండా,,, తనపైనే,, కేసు పెట్టి పోలీస్ స్టేషన్ కు రావాలంటూ పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారని గురువారం,, గోదావరిఖని పట్టణం నుండి తన స్వగ్రామమైన పెద్ద పల్లి మండలం రాగినేడు, గ్రామంలో,, తన తల్లి తండ్రి సమాధుల వద్ద గోద్రెజ్, హెయిర్ డ్రై తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు, ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటిన,, గోదావరిఖని పట్టణంలోని, సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు,,, అపస్మారక స్థితిలో ఉన్న కోరే శంకర్ కు సింగరేణి వైద్యులు చికిత్స అందిస్తున్నారు,, ఈ మేరకు కోరే,శంకర్ భార్య శ్రీమతి కోరే సరోజ,, కొడుకు కోరే,వినోద్,జరిగిన పరిణామాలను సిపికి వివరించారు, సి పి స్పందించడంతో,, గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి కోరే శంకర్ భార్య కోరే సరోజ ఫిర్యాదు మేరకు,, శంకర్ ను, కులం పేరుతో దూషించి,, చెప్పులతో కొట్టిన,, మాటేటి కనకరాజు, మాటేటి మౌనిక లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు,,, అంతేకాకుండా,,, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టేందుకు గోదావరిఖని ఏసిపి కి ఆదేశాలిచ్చినట్లు సమాచారం,,, ప్రాణాపాయ స్థితిలో ఉన్న కోరే, శంకర్ విషయంలో ఇప్పటికైనా చర్యలు తీసుకునేందుకు వారిపై కేసు నమోదు చేసినందుకు కుటుంబ సభ్యులు దళిత సంఘాల నాయకులు పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రామగుండం గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన టీచర్లకు పేరంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



రామగుండం(శుభోదయం న్యూస్ ):రామగుండం మహిళా గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన టీచర్లందరికీ పేరంట్స్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్ సభాధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లుకన్నూరి సతీష్ కుమార్, సలీం బేగ్, రామగుండం గురుకుల కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ కొప్పుల మాధవిచే చదువుల తల్లి సరస్వతి దేవి చిత్ర పటానికి పూలమాలలు క్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం గురుకుల పాఠశాల అభివృద్ధికి బదిలీపై వెళ్లిన టీచర్లు ఎంతగానో కృషి చేశారని, విద్యార్థులకు విద్యాభ్యాసం చేసి, క్రమశిక్షణతో ఉండేలా చూస్తూ వారు వివిధ రంగాల్లో నైపుణ్యం పొంది జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చేలా కృషి చేశారని, వారి సేవలు విద్యార్థుల, వారి తల్లిదండ్రుల గురుకుల అధికారుల మనస్సులలో ఎప్పుడూ నిలిచి ఉంటాయని, వారు విద్యార్థుల పట్ల కనబరిచిన శ్రద్ధ అందరికీ ఆదర్శమని తెలిపారు. వారు ఎక్కడ పని చేసిన పిల్లలకు న్యాయం చేస్తారని తెలిపారు. బదిలీపై వెళ్లిన టీచర్లు గతంలో రామగుండం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పని చేసిన మంజూల,



టి.స్వప్న, వాణి, స్వప్న, ప్రమీల, బి.రజిత, ఎం.సరోజని, జి.గీత, శ్రీవాణి, రామకృష్ణ తదితర టీచర్లందరికీ పూలభిషేకం చేసి, శాలువా కప్పి, జ్ఞాపికలను బహుకరించి సన్మానించారు. అలాగే వివిధ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన ఆర్.శ్వేతరాయ్, వినూత్న, కె.తేజస్ఫూర్తి, మండల, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన కవ్వంపల్లి శ్రీసత్య, తన్మయి, వైష్ణవి, అక్షయ తదితర విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులను అందజేసి, అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్‌తోపాటు వారి బృందం అయిన వైస్ చైర్మన్ బాదె క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి దుర్గం మురళీధర్, సెక్రటరీ సంకె సతీష్, ట్రెజరర్ రాజేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీ స్వామి, అడ్వైజర్స్ శేఖర్, కె.భాగ్యలక్ష్మి, తిరుమల, కన్నం సంపత్, మాధవి, మంగ, పల్లె శ్రీనివాస్‌తోపాటు కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్‌విపి పావని, ఎవిపి ఎం.రజిత, కె.రజిత, నర్మద, తేజశ్వి, శ్రీలత, ఎన్.సరిత, ఎన్.లావణ్య, రాజేశ్వరీ, ఇందిరా, తిరుమల, సజితా సుల్తానా, సుకన్య, సరిత, రమేష్, కె.ప్రవీణ్, సి.స్రవంతి, సిహెచ్.స్రవంతి, సిబ్బంది రాజేందర్, శేఖర్, మమత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకం సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



రామగుండం:(శుభోదయం న్యూస్ ):ఎన్టీపీసీ, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మూడుతరాల ఉద్యమశీలని, తెలంగాణ ప్రజల హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారని, ఆయన చూపించిన మార్గం ఇప్పటికీ స్ఫూర్తిదాయకమని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శుక్రవారం ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ చేసిన ఎనలేని సేవలను కొనియాడారు.తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి, సాయుధ పోరాటం నుంచి రాజకీయ పోరాటం వరకు తన త్యాగస్ఫూర్తిని చాటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన పట్టుదల, విశ్వాసం, తపన తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనే లక్ష్యంగా సమాజంలోని ప్రతి వర్గానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. ఆయన చూపిన మార్గం, విలువలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని కోరారు. ఆయన ఆశయాల కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చందనగిరి ప్రమీల, చీమల ఆనంద్, చందనగిరి శివ, ఆత్రం హరీష్, ఉట్నూరి మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున



తనకల్లు, (శుభోదయం న్యూస్ ):తనకల్లు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బదిలీల్లో భాగంగా రీ సర్వే, మరియు డిప్యూటీ తాసిల్దార్ గా మల్లికార్జున శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడున్న డిప్యూటీ తాసిల్దార్ శారద బదిలీ అవ్వగా నల్లమాడ నుంచి తనకల్లు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టారు. డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ::- గతంలో కూడా ఈ మండలానికి ఆర్ఐగా సేవలందించానని, మళ్లీ ప్రమోషన్ పైన ఇదే మండలానికి డిప్యూటీ తాసిల్దార్, మరియు రిసర్వే విభాగానికి వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నేడు ఆటో డ్రైవర్లతో సమావేశం




తనకల్లు, (శుభోదయం న్యూస్ ): తనకల్లు ఎస్సై 28.9.2024 వ తేదీ ఉదయం 10 గంటలకి ఆటోలు తో సహా డ్రైవర్లు యూనిఫామ్ ధరించి. ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్లేస్ లోకి మీ ఆటో తో సహా రావలసిందిగా మన ఎస్సై గోపి ఆదేశించారు. తనకల్లు .కుక్కంటి క్రాస్ .ఈ తోడు. గొల్లవారి పల్లి. వంకపల్లి .చెక్క వారి పల్లి .కొక్కంటి టోటల్ తనకల్లు మండల ఆటో స్టాండ్ వాళ్ళు. ప్రతి ఆటో డ్రైవరు యూనిఫామ్ కంపల్సరిగా ధరించి రావలెను. .ఏ ఒక్కరు రాని ఎడల తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు కాబట్టి ప్రతి ఒక్కరూ తప్పకుండా రావలసిందిగా తెలియజేయడమైనది.

## మాలకొండ నూతన దేవస్థాన అధికారిగా సాగర్ బాబు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): వలేటివారిపాలెం మండలం మాలకొండ లోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్, కార్యాల నిర్వహణ అధికారిగా కె.వి సాగర్ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారి దర్శనం కొరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఉద్యోగ ఉపాధి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి : జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



నెల్లూరు జిల్లా ప్రతినిది, సెప్టెంబర్ 27, (శుభోదయం న్యూస్): పర్యాటక రంగంలో ఉన్నమెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఉదయం వెంకటాచలం మండలం గొలగమూడి సమీపంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం,ట్రావెల్ మేనేజ్మెంట్ విద్యాసంస్థలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జాతీయ స్థాయి విద్యాసంస్థ మన జిల్లాలో ఉండడం మనకెంతో గర్వకారణమన్నారు.దేశవ్యాప్తంగా పర్యాటక రంగంలో విద్యార్థులకు మెండుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు.రాష్ట్రాలు,దేశాల మధ్య సత్సంబంధాలు మెరుగుపడటంలో పర్యాటక రంగానిది ప్రధాన భూమికగా కలెక్టర్ చెప్పారు.మన జిల్లాలో సుమారు వంద సంవత్సరాల పైబడిన



చరిత్ర గల కలెక్టరేట్ భవనం,బారాషహీద్ దర్గా,జిల్లా గ్రంథాలయం మొదలైన అనేక పురాతన భవనాలు ఉన్నాయని,ఇలాంటి చారిత్రాత్మక,పర్యాటక ప్రదేశాలను విద్యార్థులందరూ సందర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.భవిష్యత్ తరాలకు పర్యాటక రంగం గొప్పతనం తెలిసేలా జిల్లాలోని చారిత్రాత్మక,ఆధ్యాత్మిక ప్రదేశాల ప్రాధాన్యత తెలిసేలా డాక్యుమెంట్లను తయారుచేసి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు.ఈ జాతీయ విద్యాసంస్థ ద్వారా ఒప్పందాలు కుదుర్చుకుని జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలను ఈ విద్యాసంస్థ ద్వారా మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు. మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్న ఈ పర్యాటక విద్యా సంస్థ గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుంచి ఈ విద్యాసంస్థలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ మమేకమయ్యారు.జిల్లాలో తాము సందర్శించిన ఆధ్యాత్మిక,చారిత్రాత్మక,సాంప్రదాయక ప్రదేశాలపై ఒక డాక్యుమెంట్ తయారు చేసి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ చేయాలని సూచించారు.ఈ రంగంలో ఉన్న ఉపాధి ఉద్యోగ అవకాశాలపై తమ తోటి విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించి,పర్యాటక రంగం వైపు ఆకర్షితులయ్యేలా చూడాలని సూచించారు.అనంతరం విద్యార్థులందరూ కలెక్టర్ తో ఆటోగ్రాఫర్ తీసుకుని గ్రూప్ ఫొటోలు దిగారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఇనిస్ట్యూట్ నోడల్ అధికారి సంజీవరెడ్డి కోఆర్డినేటర్ శరవనణ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అభిలాష్, జిల్లా టూరిజం అధికారి శ్రీనివాసరావు తాసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే సత్యశోధక్ సమాజ్ 152 ఆవిర్భావ దినోత్సవం




నెల్లూరు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27, (శుభోదయం న్యూస్): బ్రాహ్మణీయ హిందూత్వ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా సి పీ ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు నెల్లూరు జిల్లా సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ నెల్లూరు జిల్లా కార్యాలయం సైదాపురం లో కుల నిర్మూలన పైసిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యదర్శి డిపి పోలయ్య ఆధ్వర్యంలో కుల నిర్మూలన పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సు లో ఆయన మాట్లాడుతూ ప్రపంచం లో ఏ దేశం లోలేని విధంగా ఈ దేశం లో అవమానీయ దుర్మార్గ కుల వ్యవస్థ ఏర్పడి మూడు వేల సంవత్సరాలు గా కొనసాగుతోందన్నారు.ప్రజలు వర్గం జాతి మతం తో పాటు సాంఘిక కులాలు ప్రాతి పదిక పై విభజించ బడి ఉన్నారన్నారు.హిందూ మతం కుల వ్యవస్థకు ప్రాతి పాదిక అయితే తరువాత క్రమం లో క్రైస్తవ మహమ్మదీయ సిక్కు మతాల లో కులాలు ఏర్పడ్డాయన్నారు.పుట్టిన బిడ్డ దగ్గర నుండి చనిపోయే వరకు కులం మతం ప్రసక్తి సమాజం లో సాగుతోందన్నారు.నేడు మూడు వేల కులాలు లక్షకు పైగా విభజించ బడి ఉన్నాయన్నారు.కుల వ్యవస్థ ప్రజా స్వామ్యానికి లౌకిక వాదానికి తీవ్ర వ్యతిరేక మైందని ఎద్దేవా చేశారు.ఈ వర్ణ వ్యవస్థలకు వ్యతిరేకంగా ఎందరో మహనీయులు కృషి చేశారన్నారు.మధ్య యుగాల కాలం లోకుల వ్యతిరేక ఉద్యమం భక్తి ఉద్యమం పేరు తో కొనసాగిందన్నారు.రామానుజుడు,రామ నందుడు,తుకారం బసవేశ్వరుడు,కబీర్,జ్ఞానేశ్వర్ ఆంధ్రప్రదేశ్ లో బ్రహ్మ నాయుడు,వేమన పోతులూరి వీర బ్రహ్మం వంటి వారు కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రచారం చేసిన వారేనన్నారు.కుల నిర్మూలన కోసం జ్యోతి బాబా పూలే సత్య శోధక్ సమాజ్ ను స్థాపించి నిర్విరామంగా కృషి చేశారన్నారు.సత్య శోధక్ సమాజ్ 152 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని బ్రాహ్మణీయ హిందూత్వ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 24 నుండి 30 వరకు దేశ వ్యాప్తంగా కుల నిర్మూలన అవగాహన సదస్సులు సభలు ప్రదర్శనలు సహపంక్తి భోజనాలు నిర్వహించాలని సిపి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పిలుపు నిచ్చిందన్నారు.వెనుక బడిన మాలి కుటుంబం లో జన్మించిన జ్యోతి బా పూలే వర్ణ వ్యవస్థను అవమానాలకు వివక్షతకు స్వయంగా గురై బాద పడి ఈ విధంగా తక్కువ కులాల వారు మానసికంగా బానిసత్వన్ని అలవర్చుకునేలా లోంగి పోవడానికి కారణం పవిత్ర గ్రంధాలు గా పరిగణించ బడే మత గ్రంధాలు వేదాలు ఇతి హసాలు పురణా లేనని బావించారన్నారు.అంటరాని యువతి యువకుల కోసం పాఠశాలలను నెలకొల్పా రన్నారు.ఆడబిడ్డలకు ప్రత్యేక పాఠశాల నెల కొల్పి వారికి విద్యను అందించడం కోసంతన బార్య సావిత్రి బాయి పూలే కి చదువు నేర్పి శిక్షణ యిచ్చారన్నారు.తొలి మహిళా ఉపాధ్యాయు రాలుగా సావిత్రి బాయి పూలే అగ్ర కుల చీదరింపులకు,బెదిరింపులకు,దా డు లను లెక్క చేయ కుండా జ్యోతి బాపులే బాటలో పయనించిందన్నారు.1873 లో సెప్టెంబర్ 24న సత్య శోధ క్ సమాజాన్ని స్థాపించి అవమానీయ కుల నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేశారన్నారు.నేడు ప్రభుత్వాలు దళితులకు అది వాసీలకు పీడిత ప్రజానీ కానికి యిచ్చే సంక్షేమ పథకాలు తీసుకొచ్చే సంస్కరణలు కేవలం వారిని నిత్యం ప్రభుత్వాల పై ఆధార పడే వాళ్ళు గా తయారు చేయడం తప్ప మరొకటి కాదన్నారు.ఆయా వర్గాల విముక్తి మాత్రం భూమి సమస్య తోనే ముడి పడి ఉందన్నారు.గతం లో ప్రభుత్వం వేసిన కోనేరు రంగారావుకమిషన్ ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాలు భూమి పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందన్నారు.కానీ భూ పంపిణీ జరగ లేదన్నారు.భూ పోరాటాలకు దళిత ఆది వాసి పీడిత ప్రజానీకం సమాయత్తం కావాలన్నారు.ఆ బాటలో దళితులు ఆది వాసి లు పీడిత ప్రజలు పయనించాలని కోరారు.కుల వ్యవస్థకు మూలమైన అర్ధ వలస అర్ధ భూస్వామ్య వ్యవస్థ నూతన ప్రజా స్వామిక విప్లవం ద్వారా కూల్చి వేయాల న్నారు.ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు ఉమ్మడి నెల్లూరు జిల్లా కార్యదర్శి కె రమేష్ ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా కార్యదర్శి ఎం అంకయ్య,జిల్లా నాయకులు ఎం వెంకటయ్య,ఐ ఎఫ్ టి యు ఉమ్మడి గూడూరు డివిజన్ కార్యదర్శి కె చంగల్ రావు ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు వై సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముంబైని మరోసారి ముంచెత్తనున్న భారీ వర్షాలు



ముంబై : మహారాష్ట్రకు వాతావరణ శాఖ మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. మరోసారి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేసింది. రెండ్రోజుల క్రితం భారీ వర్షాలు ముంబై నగరాన్ని ముంచెత్తాయి. ఫలితంగా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. జనజీవనం స్తంభించి పోయింది. ఈ తరుణంలో శుక్రవారం మధ్యాహ్నం వాతావరణ శాఖ ముంబైకి మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. బలమైన పశ్చిమ గాలుల కారణంగా శుక్రవారం ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శుక్రవారం నుంచి శనివారం ఉదయం 8గంటల వరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ సందర్భంగా పాల్ఘర్, రాయ్‌గఢ్ పరిసర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అంతేకాదు ముంబైలోని పలు ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలుస్తోంది.

## తెలంగాణలో ఆ రెండు గ్రామాలకు అరుదైన అవార్డులు




హైదరాబాద్,: తెలంగాణ రాష్ట్రానికి రెండు జాతీయ అవార్డులు వరించాయి. ఉత్తమ పర్యాటక గ్రామాలుగా నిర్మల్, సోమశిల అవార్డులు పొందాయి. 2024 సంవత్సరానికి గాను కేంద్ర పర్యాటక శాఖ ఎనిమిది కేటగిరీలలో పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో "క్రాఫ్ట్స్" కేటగిరీలో ఉత్తమ గ్రామంగా నిర్మల్ ఎంపిక కాగా.. "స్పిరిచ్యువల్ – వెల్నెస్ " కేటగిరీలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల గ్రామం ఎంపికైంది. ఈరోజు (శుక్రవారం) ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కేంద్రం ఈ అవార్డులను ప్రదానం చేసింది. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్కడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ పర్యాటక గ్రామాలుగా నిర్మల్, సోమశిల ఎంపికైన నేపథ్యంలో ఆ గ్రామాలకు చెందిన అధికారులు అవార్డులను అందుకున్నారు. నిర్మల్ జిల్లా నుంచి అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్ టాయ్స్, ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.పెంటయ్య... సోమశిల నుంచి పర్యాటక శాఖ అధికారి టి.నర్సింహా ఈ అవార్డులను అందుకున్నారు. కాగా.. ఒక దేశ ఆర్థిక ప్రగతిని ప్రభావితం చేసే అంశాల్లో పర్యావరణం ఒకటి. ప్రతిదేశంలోనూ చూడదగ్గ ప్రదేశాలు, కట్టడాలు అనేకంగా వుంటాయి. వాటిని అభివృద్ధిపరిచి పర్యాటక కేంద్రాలుగా మార్చి ఆదాయ వనరులుగా తీర్చితే దేశం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుంది. ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ఏజెన్సీని ది వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసింది. పర్యాటక అంశాల్లో ఈ అంతర్జాతీయ టూరిజం సంస్థ ప్రపంచ వేదికగా పనిచేస్తోంది. ఇది ఒక్కో సంవత్సరం ఒక్కో కాన్సెప్ట్ పేరిట వరల్డ్ టూరిజం డే నిర్వహిస్తోంది. ఈ ఏడాది "పర్యాటకం– శాంతి" నినాదంతో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. పర్యాటక రంగం అభివృద్ధిలో పయనించాలంటే ముందుగా ప్రభుత్వాలు అవసరమైన నిధులను సమకూర్చాలి. పర్యాటక ప్రాంతాల ప్రాశస్త్యాన్ని పరిగణలోకి తీసుకుని అక్కడ సదుపాయాలను తీర్చాలి. అంతకంటే ముఖ్యంగా ఆయా పర్యాటక ప్రాంతాల గురించి విస్తృతమైన ప్రచారం ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అప్పుడే ఆయా పర్యాటక ప్రాంతాలను సందర్శించాలన్న ఉత్సాహం ఏర్పడుతోంది. తెలంగాణలో ఎన్నో అందమైన ప్రదేశాల ఉన్నాయి. ఉరుకులు పరుగుల జీవితానికి కాస్త విరామం ఇచ్చేందుకు అనేక మంది మంచి మంచి ప్రదేశాలకు వెళ్లాలని అనుకుంటుంటారు. ప్రకృతి అందాలు, చుట్టూతా పచ్చదనంతో ఉండే ప్రదేశాలను పర్యాటకులు ఎక్కువగా ఇష్టపడుతుంటారు. తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలో ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి. అనంతగిరి హిల్స్, వరంగల్ భద్రకాళీ టెంపుల్, వేయి స్తంబాల గుడి, నిర్మల జిల్లాలోని బాసర ఆలయం, నిర్మల్ కోట, ఆదిలాబాద్ జైనాత్ ఆలయం, గాయత్రి, కుంటారి, పొచ్చెర జలపాతాలు, నిజామాబాద్‌లోని కంఠేశ్వర్ ఆలయం, డిచ్‌పల్లి రామాలయాలు, సారంగాపూర్ హనుమాన్ మందిర్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రాచీన ఆలయాలు, వారసత్వ ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఖిల్లాలు, జలపాతలు ఎన్నో తెలంగాణలోని 33 జిల్లాలో విస్తరించి ఉన్నాయి.

## కాంగ్రెస్ సంచలన నిర్ణయం..



**న్యూఢిల్లీ,:**హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార వేడి పతాక స్థాయికి చేరుకుంది. పోలింగ్ గడువు సమీపిస్తోన్న కొద్దీ బహిరంగ సభలు, రోడ్ షోలు హోరెత్తుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి భారతీయ జనతా పార్టీ–జన్ నాయక్ జనతా పార్టీ, ఈ దఫా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే పట్టుదలతో కాంగ్రెస్ వ్యూహ ప్రతివ్యూహాలను రూపొందించుకున్నాయి. మొత్తం 90 నియోజకవర్గాలు ఉన్న అసెంబ్లీపై పట్టు సాధించడానికి తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. ఒకే దశలో పోలింగ్ షెడ్యూల్ అయింది హర్యానాలో. అక్టోబర్ 5వ తేదీన పోలింగ్ జరుగనుంది. 8వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఇక్కడ పోల్ అయిన ఓట్లను కూడా అదే రోజున లెక్కిస్తారు. మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 73 జనరల్ సీట్లు. 17 స్థానాలు ఎస్సీ రిజర్వ్‌డ్. మొత్తం 20.1 మిలియన్ మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 10.6 మిలియన్ల మంది పురుషులు, 9.5 మిలియన్ల మంది మహిళలు ఉన్నారు. 4,52,000 మంది మొదటి సారిగా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా– ఈ ఎన్నికల్లో మొత్తం 89 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఒక్క స్థానాన్ని మాత్రం మిత్రపక్షం సీపీఎంకు కేటాయించారు. ప్రస్తుతం అందరి దృష్టి కూడా జులానా నియోజకవర్గంపైనే ఉంది. దీనికి కారణం– అక్కడ రెజ్లర్ వినేష్ ఫొగట్ పోటీ చేస్తోండటమే. కాంగ్రెస్ అభ్యర్థిగా ఆమె బరిలో దిగారు. ఈ పరిణామాల మధ్య పార్టీకి చెందిన 13 మందిపై కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా వేటు వేసింది. ఆరు సంవత్సరాల పాటు వారిని బహిష్కరించింది. ఎన్నికల సమయంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు హర్యానా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వెల్లడించింది. బహిష్కరణకు గురైన వారిలో నరేష్ ధండే– గుహ్లా, పర్దీప్ గిల్– జింద్, సజ్జన్ సింగ్ ధుల్– పుండ్రి, సునిత బట్టన్– పుండ్రి, రాజీవ్ మామూరామ్ గోందర్– నిలోఖేరీ, దయాల్ సింగ్ శిరోహి– నిలోఖేరీ, విజయ్ జైన్– పానీపట్ రూరల్, దిల్‌బాగ్ సందిల్– ఉఛనా కలాన్, అజిత్ ఫొగట్– దాద్రి, అభిజిత్ సింగ్– భివానీ, సత్‌బీర్ రటేరా– భివానీ ఖేరా, నీతూ మాన్– ప్రిథ్లా, అనితా ధుల్ బద్‌సిక్రి– కలాయత్ ఉన్నారు. ఆరు సంవత్సరాల పాటు వారిని పార్టీ నుంచి బహిష్కరించినట్లు హర్యానా పీసీసీ చీఫ్ ఉదయ్ భాన్ వెల్లడించారు.

## తిరుమల వెళ్లే ప్రతి ఒక్కరూ తితిదే నిబంధనలు పాటించాలి



అమరావతి: తిరుమల శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ తితిదే నిబంధనలు పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు " భక్తుల మనోభావాలు, ఆచారాలకు భిన్నంగా ఏ ఒక్కరూ వ్యవహరించొద్దని విజ్ఞప్తి చేస్తున్నా. కలియుగ వైకుంఠమైన తిరుమల శ్రీవారి ఆలయం కోట్లాది మంది హిందువులకు అతిపెద్ద పుణ్యక్షేత్రం. ఈ దివ్యక్షేత్రం ఏపీలో ఉండటం మనందరి అదృష్టం. ఏడుకొండలవాడి పవిత్రతను కాపాడేందుకు, భక్తుల మనోభావాలను పరిరక్షించేందుకు మా ప్రభుత్వం ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. తిరుమల దర్శనానికి వెళ్లే ప్రతి భక్తుడు అత్యంత నియమనిష్టలతో, శ్రద్ధాసక్తులతో స్వామివారిని ఆరాధిస్తారు. భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ క్షేత్ర పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆలయ నియమాలు, ఆగమశాస్త్ర ఆచారాలను, తితిదే నిబంధనలను తప్పక పాటించాలని కోరుతున్నా. భక్తుల మనోభావాలకు, ఆలయ ఆచారాలకు భిన్నంగా ఎవరూ వ్యవహరించొద్దని విజ్ఞప్తి చేస్తున్నా" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# విష సంస్కృతిలో యువత!



సమాజంలో గ్రామీణ పేద, మధ్య తరగతి యువత కాలాన్ని వృధా చేస్తూ వారి చదువులను పది, ఇంటర్‌లకే పరిమితం చేస్తున్నారు. మెజారిటీ యువత ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలో విగ్రహధారణ పేరుతో పూజలు నిర్వహించి తమ విలువైన సమయాన్ని వృధా చేయడానికి పూనుకుంటున్నారు. భక్తి భావం, విగ్రహాలను పూజించడం లాంటివి వారి వారి వ్యక్తిగత విషయం కానీ ఆ విగ్రహాల పేరుతో మనం ఎంత సమయం వృధా అవుతుందో ఒక్కసారిగా ఆలోచన చేద్దాం. పండగ సంబరాల పేరుతో పూజలు నిర్వహించే యువతలో, ఎంత నిబద్ధత ఉందో, ఎంత భక్తి ఉందో ఆలోచన చేసుకోవాల్సిన అవసరం ఉంది. విగ్రహలు పెట్టడానికి చందాలు వసూల్ చేసి సంబరాలు చేసి, కొంతమంది ఆ వచ్చిన డబ్బులో మిగిలిన దానిని దందాలు చేస్తూ, చిట్టీలు వేస్తూ, మద్యం సేవించడం వంటివి చేస్తున్నారు. కానీ తమకు రావాల్సిన లేదా కావాల్సిన హక్కుల కోసం పది మందిని జతచేసి అడుగు ముందుకు వేయాలనే తపన ఉండడం లేదు.

### ఉన్నత లక్ష్యాలను ఎంచుకోకుండా..

ప్రజాస్వామ్యహితంగా జరిగే ఎన్నికలలో స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోకుండా మేము 10 మందిమి ఉన్నామంటూ, ఖర్చులకు డబ్బు, మద్యం ఇతరత్రా అవసరాలు తీర్చుకునేలా వ్యవహరించడం గతంలో కంటే ఈ కాలంలో ఎక్కువ అయింది. అదే పది మంది యువత కలిసి తమ గ్రామ అభివృద్ధి కోసం ప్రశ్నించాలన్న ఆలోచనను మర్చిపోతున్నామన్న విషయాన్ని మనమంతా గుర్తు చేసుకోవాల్సిన అవసరం లేకపోలేదు. ఇలా విగ్రహాలు పెట్టడం, పూజించడం తప్పు పట్టడం లేదు. కానీ ఉన్నత లక్ష్యాలను ఎంచుకోకుండా విగ్రహాలు పెట్టి అక్కడే సమయాన్ని వృధా చేస్తున్నామా? లేదా? మనస్సుతో తేలిక సమయంలో ఆలోచన చేద్దాం. లక్షలాది రూపాయలను ఖర్చుపెట్టి విగ్రహాల వద్ద చీరలు, పండ్లు, ఫలాలు పెట్టి అవి దేవుడివి అని.. వేలం పాట వేసి వాటికి లక్షల రూపాయలు వసూలు చేసి కొనుగోలు చేసిన వారిని గొప్పగా చిత్రీకరించి, కిందిస్థాయి పేద ప్రజలను తక్కువ చేసి చూస్తున్నారు. అలాగే ఆ విగ్రహం ఉన్నన్ని రోజులూ కాలాన్ని వృధా చేస్తూ డీజేలు పెడుతూ మోడ్రన్ విష సంస్కృతి సంప్రదాయాలు, సామ్రాజ్యవాద విష సంస్కృతిలో నిమగ్నమవుతున్నారు. గ్రామాలలో డీజేలు పెట్టి మద్యం తాగి గొడవలు పెట్టుకుని పగలు పెంచుకుని కేసులు నమోదు అయి కోర్టుల చుట్టూ తీరుతున్న యువత లేకపోలేదు. మంచినీటి కంటే కూడా మద్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న కాలంలో యువత తాగుడుకి బానిస అయ్యి అనారోగ్యాల బారిన పడి అకాల మరణాలు చెందుతున్నారు. తల్లిదండ్రులకు ముసలితనంలో బుక్కెడు బువ్వ వేయాల్సిన వాళ్లే చిన్న వయస్సులో అకాల మరణంతో తల్లిదండ్రులకు కన్నీటి శోకం మిగిలిస్తున్నారు.

### పోటీతత్వం ఇందులోనూ ఉండాలి!

ఇలాంటి చేష్టల వలన తల్లిదండ్రులు కలలుగన్న కలలను సహకారం చేయడంలో ప్రతి ఒక్కరం వెనకడుగు వేసినట్టే తప్ప సాధించింది ఏమీ లేదనే స్పష్టం. అందుకే యువత సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, వ్యాపారవేత్తగా ఉన్నత లక్ష్యం వైపుగా అడుగులు వేయాల్సిన అవసరం యువతపై ఉంది. పోటీ ప్రపంచంలో ఉన్నత ఆశయాల వైపు పోటీపడదాం. ఒక బజారులో విగ్రహం పెట్టారని, మన బజారులో విగ్రహం పెట్టాలనే పోటీతత్వం ఉన్నట్లు గానే, ఒక బజారులో ఆ వ్యక్తి ఉన్నత స్థాయిలో ఎదిగాడని, మనం ఎందుకు ఎదగవద్దని, 10 మంది కలిసి గ్రామ, పట్టణ, ప్రాంత అభివృద్ధికి మన పాత్ర కోసం మన స్థానం కోసం అడుగులు వేయాలన్న పోటీ తత్వాన్ని పెంపొందించుకుందాం. నాడు, నేడు సమాజంలో ఉన్నత చదువులు చదివి ప్రజాసమస్యలపై పోరాటాలు చేసి అసువులు బాసిన ఎంతో మంది అమరవీరులు లేకపోలేదు. అలాంటి వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకుని వారి చరిత్రను అధ్యయనం చేసేందుకు ప్రయత్నం చేద్దాం.

# విద్యలో గుణాత్మక మార్పు తెస్తుందా!



విద్య సమాజ వికాసానికి గీటురాయి. ప్రజలందరికీ విద్య అందుబాటులో ఉంటే ఆర్థికాభివృద్ధి వేగవంతమవుతుంది. తద్వారా సాంకేతిక ప్రగతి, సాంఘిక సమానత్వం, సమన్యాయం, అందరికీ దక్కుతాయి. ప్రపంచంలో అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల ఆర్థిక, సాంఘికాభివృద్ధిలోని వ్యత్యాసాలకు ప్రధాన కారణం విద్యాప్రణాళికలలోని తారతమ్యాలేనని ప్రపంచ అభివృద్ధి నివేదికలు పేర్కొంటున్నాయి. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే 2021 ప్రకారం, తెలంగాణాలో పేద విద్యార్థుల అభ్యాస ఫలితాలు సరిగా లేవని, విశ్వవిద్యాలయాలలో ప్రచురణ, పరిశోధన ఫలితాలు కూడా తగ్గుతున్నాయనీ, విద్యార్థుల నైపుణ్యం, సామర్థ్యం ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉండటం లేదని తెలుస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వ అధ్యయనాలు అనేక అంశాలను గుర్తించాయి.

### విద్యలో నైపుణ్య లేమి

అందుకే వీటన్నింటిని అనుసరించి ప్రాథమిక పాఠశాలలోని పూర్వ ప్రాథమిక స్థాయి అంటే బాల్యవిద్యను మరింత అందుబాటులోకి తేవడం, అలాగే ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు నైపుణ్యాలు, విద్యార్థుల సమగ్ర సంపూర్ణ అభివృద్ధికై మార్గాల అన్వేషణ, ఉన్నత విద్యాసంస్థలు అప్రెంటిస్షిప్ కాలంలో స్కిల్స్‌ను, ఉపాధితో ఏకీకృతం చేసే విధాన రూపకల్పనలు, చివరిగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేయడానికి అవసరమైన నైతిక విలువలతో కూడిన విద్యను అందించే లక్ష్యంగా సిలబస్ మొదలుకుని అన్ని అంశాల అధ్యయనం, మేధోమథనం, కొత్త ఆలోచనలు, ప్రయోగాత్మక పరిశోధనలతో విలువలను పెంచడం, మార్గదర్శకాలు, నియమాలు రూపొందించడానికి తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ సమగ్ర విద్యా విధాన రూపకల్పనే దీని ధ్యేయం.

### కమిషన్ ముందు ఎన్నో సవాళ్లు..!

రాష్ట్రంలో విద్యా కమిషన్ నియామకం ఇదే ప్రథమం. ఈ కమిషన్ ముందు అనేక సమస్యలు, సవాళ్లు కలవు. గడిచిన పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసినప్పటికీ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందనడానికి లేదు. ఎందుకంటే లక్షలాది మంది విద్యార్థులకు విద్యనందించిన వందలాది గురుకుల విద్యాసంస్థలను వివిధ సొసైటీల ఆధ్వర్యంలో నెలకొల్పి నిర్వహిస్తూ వచ్చింది. వాటిలో చదివిన విద్యార్థులు దేశంలోని ప్రతిష్టాత్మకమైన సంస్థలలో ఉన్నత విద్య కోసం ఎంపికయ్యారు. ఉపాధి, ఉద్యోగ పరీక్షలలోను అత్యుత్తమ ఫలితాలను కనబరిచారు. అయితే ప్రభుత్వ యూనివర్సిటీలను పట్టించుకోకుండా ప్రయివేటు యూనివర్సిటీలకు గత ప్రభుత్వం ద్వారాలు తెరిచింది. సాంకేతిక విద్యా విషయంలో ప్రత్యేక కృషి చేయలేదు. కానీ అనేక ఐటీ కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానించింది. సింగిల్ డిజిట్‌కే పరిమితమైన మెడికల్ కాలేజీలను పదులసంఖ్యకు పెంచింది. కానీ అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదనేది ముమ్మాటికీ వాస్తవం.

### ప్రయివేట్ భాగస్వామ్యంతో విద్య ప్రమాదం!

ప్రస్తుత విద్యా విధానంలో పాఠశాల స్థాయి వరకే అనేక రకాల పాఠశాలలు ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహించబడుతున్నాయి. ఇవిగాక రకరకాల రెసిడెన్షియల్ విద్యాసంస్థలు కలవు. ఈ సంస్థలన్నీ తమకు అనుకూలమైన, అనుగుణమైన విధానాలు రూపొందించుకుని నిర్వహించుకుంటున్నాయి. వీటన్నింటినీ ఒకేచోట ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌గా ఏర్పాటు చేసి నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ సామాజిక, మత ప్రాతిపదికన ఏర్పడిన గురుకులాలను ఒక చోటికి చేర్చి నిర్వహించాలనుకోవడం కత్తిమీద సామే. అంతేగాకుండా చాలా సంస్థలకు సొంత భవనాలు, సంపూర్ణ సౌకర్యాలు కల్పించబడినవి. వాటిని ఇప్పుడు వదిలేస్తే కోట్లాది ప్రజాధనం వృధానే. ప్రభుత్వం సాంఘిక, లింగభేదాలు, అసమానతలు తొలగించి అన్ని స్థాయిలలో సమానత్వం సాధించేందుకు కృషి చేస్తుందంటూనే, ప్రైవేటు భాగస్వామ్యంతో ముందుకు వెళ్తామని పేర్కొంది. అయితే ప్రయివేటు సంస్థలు నిధులు సమకూర్చితే సమాన అవకాశాల కల్పనపై వాటి ప్రభావం పడుతుంది.

### అభ్యాస ఫలితాల మెరుగుదల ఆవశ్యం!

విద్యాకమిషన్‌కు ఇచ్చిన గడువు రెండు సంవత్సరాలు. రెండు సంవత్సరాలకు అటుఇటుగా ప్రస్తుత ప్రభుత్వ మూడో సంవత్సరపు పాలన కాలంలో కమిషన్ నివేదికను అందజేస్తుంది. అయితే అప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి మిగిలేది రెండు సంవత్సరాలు. నాణ్యత గల విద్యను అందించడం, విద్యార్థి అభ్యాస ఫలితాలను మెరుగుపరచడం అంటే అది నిరంతర ప్రక్రియ. సంవత్సరాల తరబడి కృషి చేస్తే తప్ప మంచి ఫలితాలను సాధించలేం. మరీ అంత తక్కువ కాలంలో ప్రభుత్వం కమిషన్ సూచనలను ఎలా అమలు చేసి ఫలితాలను రాబడుతుందో వేచిచూడాల్సిందే. అలా కాకుండా కమిషన్ ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు చేస్తూ వెనువెంటనే వాటిని అమలు పరిస్తే బాగుంటుంది. ఉదాహరణకు రాష్ట్రంలో రోజూ ఒకచోట రెసిడెన్షియల్ విద్యాలయాలలో సరైన వసతులు లేవని, నాసిరకమైన ఆహారం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డెక్కడం నిత్యకృత్యమైంది. మరి కమిషన్ రిపోర్ట్ వచ్చే వరకు ఇలాంటి సంఘటనలు జరక్కుండా ఉంటాయా?

### విద్యా బడ్జెట్ పెంపుదలే పరిష్కారం!

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యకోసం బడ్జెట్‌లో పదిహేను శాతం కేటాయిస్తాననడం చాలా సంతోషం. అదే విధంగా మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. గత ప్రభుత్వం కూడా కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తామని అట్టహాసంగా ప్రకటించి చివరకు హామీగానే మిగిల్చిపోయింది. కాబట్టి కొత్తవి స్థాపించడం కంటే ఉన్నవాటిని బలోపేతం చేస్తూ, నిరంతర పర్యవేక్షణలతో అత్యుత్తమ ఫలితాలను రాబట్టవచ్చును. రాశి కంటే వాసి గొప్పది. పరిమాణాత్మక మార్పు కంటే గుణాత్మక మార్పు సమాజ ప్రగతికి గీటురాయి. కాబట్టి పటిష్ట విద్యా ప్రణాళికలను రూపొందించడం కాదు వాటిని అమలు చేయడం అంతకంటే ముఖ్యం.

# ఓబీసీ క్రీమీలేయర్‌పై పునర్విచారణ అవసరం!




ఎస్సీ వర్గీకరణ సమస్యపై సుప్రీంకోర్టు తీర్పు ఇస్తూ.. ఎలాంటి విచారణా పరిధి లేకుండానే క్రీమీలేయర్ ప్రస్తావన తీసుకు రావడం తీవ్ర విమర్శలకు దారితీసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తమ పరిధిని అతిక్రమించారంటూ బహుజన ఉద్యమకారులు, సామాజికవేత్తలూ అభ్యంతరం వ్యక్తపరిచారు. సదరు తీర్పులో క్రీమీలేయర్‌పై న్యాయమూర్తులు వెలిబుచ్చిన అభిప్రాయాలని పరిగణించేది లేదంటూ.. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లకు క్రీమీలేయర్ పరిమితి విధించే ఆలోచన లేదంటూ కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయాల్సి వచ్చింది. మరి ఓబీసీ వర్గాలకు మాత్రం క్రీమీలేయర్ నిబంధన సమంజసమేనా? ఇప్పటి వలెనే, నాడు సైతం.. అనగా, మండల్ కమిషన్ తీర్పు సమయంలో.. క్రీమీలేయర్ భావనను అవసరం లేకున్నా తీసుకువచ్చారా రిజర్వేషన్ ఫలాలను అణచివేయబడ్డ వర్గాలకు అందించే క్రమంలో క్రీమీలేయర్ నిబంధన.. అడ్డంకిగా నిలుస్తున్నదా? ఆశయ సాధనకు ఉపకరిస్తున్నదా..? అనే చర్చ నేడు దేశవ్యాప్తంగా సాగుతున్నది. సామాజిక న్యాయమనేది.. మన రాజ్యాంగ లక్ష్యాలను నెరవేర్చే ఒక మహత్తర సాధనం. అది గతిశీలమే కాకుండా.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపు మార్చుకుంటుంది.

వ్యతిరేకిస్తున్న వారిని చల్లబరచడానికి..

వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ల హక్కును సంక్రమింపజేసిన రాజ్యాంగపు అధికరణలలో ఎక్కడా క్రీమీలేయర్ ప్రస్తావనే లేదు. 7 ఆగస్టు, 1990న.. మండల్ కమిషన్ సిఫారసులు అమలు పరుస్తూ, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్స్ కల్పించనున్నామని నాటి వీపీ సింగ్ ప్రభుత్వం ప్రకటించడంతో దేశవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బలహీన వర్గాల హక్కులను అంగీకరించని ఆధిపత్య వర్గాల వారు గొడవలు సృష్టించారు. ఓబీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ ఇంద్రా సాహ్నీ అనే ఒక లాయర్ వేసిన కేసు సుప్రీంకోర్టుకు చేరింది. ఆ పరిస్థితుల్లో.. వ్యతిరేకిస్తున్న వారిని చల్లబరచడానికి.. ఎవరూ అడగని క్రీమీలేయర్ నిబంధనని న్యాయమూర్తులు ముందుకు తీసుకొచ్చారు.

రిజర్వేషన్ లక్ష్యం పేదరిక నిర్మూలన కాదు..

వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ల వెసులుబాటు కల్పించిన రాజ్యాంగ అధికరణం 16(4), సామాజిక వెనుకబాటుకు గురైన వర్గాలకు రాజ్య వ్యవస్థలో తగిన ప్రాతినిధ్యం కల్పించడమే రిజర్వేషన్ల అసలు ఉద్దేశమని స్పష్టీకరిస్తున్నది. రిజర్వేషన్ వ్యవస్థ పేదరిక నిర్మూలన పథకం కాదు. వేల ఏళ్ల కుల వివక్ష కారణంగా ప్రాతినిధ్యానికి నోచుకోని వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి తప్ప.. ఆ వర్గాలలోని వారు పేదవారా, సంపన్న వర్గమా.. అనే ప్రశ్న ఉత్పన్నం కారాదు. ఓబీసీ కోటా నియామక ప్రక్రి యలో.. ఆ వర్గంలోని పేదవారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి, క్రీమీలేయర్‌గా గుర్తించబడిన వారికి రెండవ ప్రాధాన్యత ఇచ్చే.. ప్రాధాన్యతా విధానం పాటించినా కొంత మేరకు సమంజసంగా ఉండేది. క్రీమీలేయర్ పేరుతో మొత్తానికే మినహాయించిన కారణంగా ఓబీసీ వర్గాలకు దక్కాల్సిన ఉద్యోగాలు ఆధిపత్య వర్గాల పాలవుతున్నాయి. రిజర్వేషన్ వ్యవస్థ లక్ష్యం నీరుగారి పోతున్నది.

మూడు దశాబ్దాలు గడిచినా..

2022–23 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీ వర్గాల వాటా 22 శాతానికే పరిమితమై ఉన్నది. గ్రూప్ –ఏ ఉద్యోగాలలో దక్కిన వాటా కేవలం 18 శాతం మాత్రమే. ఉన్నత స్థాయి బ్యూరోక్రసీలో నామమాత్రం వాటా సైతం లేదు. వివిధ మంత్రిత్వ శాఖలలోని.. జాయింట్ సెక్రటరీ నుండి సెక్రటరీ వరకు ఉన్న అధికారగణం మొత్తం 451 అయితే.. అందులో కేవలం 13 మంది మాత్రమే ఓబీసీలు ఉన్నారు. ఐఐటీ, ఐఐఎం, సెంట్రల్ వర్సిటీలలో ఓబీసీ ప్రొఫెసర్లు ఉన్నది 4 శాతమే. 60 శాతం వరకు జనాభా ఉన్న వర్గానికి 27 శాతం రిజర్వేషన్లు కేటాయించి మూడు దశాబ్దాలు గడిచిన తర్వాత నెలకొన్న పరిస్థితి ఇది! క్రీమీలేయర్, నాట్ ఫౌండ్ సూటబుల్ అనేవి నేటి కాలపు పురుష సూక్తంగా పనిచేస్తూ, కొత్త తరహా మను వ్యవస్థను సృష్టిస్తున్నాయని బహుజన ఉద్యమకారులు ఆక్షేపిస్తున్నారు. జనాభాలో 10% కూడా లేని ఆధిపత్య వర్గాల వారు.. 90 శాతం ఉన్నతోద్యోగాలను తమ గుప్పిట్లోనే నేటికీ పెట్టుకోగలిగారంటే.. కుల వ్యవస్థ ఈ దేశంలో రూపుమాసిందని, గత కాలపు ముచ్చటని.. ఎవరైనా ఎలా అనగలరు?

సామాజిక న్యాయం అందించడం కోసం..

సామాజిక న్యాయం నేడు అందరూ అంగీకరిస్తున్న సత్యం. 35 ఏళ్ల క్రితం.. విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసుల అమలుకు పూనుకున్నప్పుడు.. ఆధిపత్య వర్గాలు నానా యాగీ చేశాయి. దేశవ్యాప్తంగా అల్లర్లు సృష్టించాయి. 1990 పంద్రాగస్టు సంబరాలలో.. ఎర్రకోటపై త్రివర్ణ పతాకం ఎగరవేసి ప్రసంగించిన వీపీ సింగ్.. 'ఓబీసీ రిజర్వేషన్ల వ్యవస్థ పురుడు పోసుకున్నది. బయటకు వచ్చిన బిడ్డను మళ్లీ తల్లి గర్భంలోకి నెట్టి వేయడం సాధ్యమయ్యే పని కాదు' అంటూ తేల్చి చెప్పేశారు. ఈ మూడు దశాబ్దాలలో బీసీ బిడ్డలకు దక్కాల్సిన సామాజిక న్యాయం గురించి సమాజంలో మరింత సానుకూల వాతావరణం ఏర్పడింది. కులగణన కూడదని వ్యతిరేకించిన వర్గాలు సైతం.. నేడు తమ అభ్యంతరాలని అటకెక్కిస్తున్నాయి. కులగణన అంశానికి ఒక శాస్త్రీయ పరిష్కారం అందించడంతోపాటు క్రీమీలేయర్ నిబంధనపై పునర్విచారణ చేపడితేనే.. మెజారిటీ వర్గాల ఆకాంక్షలకు గుర్తింపు లభించినట్టు అవుతుంది. సామాజిక వివక్ష కారణంగా సమ అభివృద్ధికి నోచుకోని వర్గాలకు సామాజిక న్యాయం అందించడమనేది.. ఆయా వర్గాలకు అందించే భిక్ష కానే కాదు. దేశ పునర్నిర్మాణ ప్రక్రియలో అది ఒక భాగం.